స్థాపితము 1926 రిజిస్టరునెం ఎ.92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 268 :: హైదరాబాద్, శనివారము 14 - 10 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

3000 ల సంవత్సరాలనాటి నగరం

టెల్ అవివ్, అక్టోబరు 13

ఇస్రాయేల్ లోకంలా అత్యుత్తమమయిన పురాతనవస్తుపరిశోధనా ప్రవీణత కలిగిన ప్రొఫెసర్ వి. మజార్ నాయకత్వము క్రింద ఒక పురాతన వస్తు పరిశోధక బృందం కింగ్ డేవిడ్ శకం (అంటే 1000 క్రీస్తు పూర్వం) నాటి ఒక ఇస్రాయేల్ లోని నగరాన్ని వెలికితీసింది. ఈ నగరాన్ని టైబెరియాస్ లోని నస్సిటా నగరానికి సమీపముగా ఉండే గలిలీ సరస్సు తూరుపు ఒడ్డున కనుగొన్నారు. (నఫెన్)

త్రిపురాలో మొట్టమొదటి యినుపదారి

పాండు, అక్టోబరు 13

రైల్వే లోర్డు చేత మంజూరు చెయ్యబడిన కల్కాలీమబ్ - ధరం నగర్ రైలు మార్గం నిర్మాణం వచ్చే పాడిసీజన్ లో ప్రారంభింపవచ్చు నని అధికారికంగా యిక్కడికి తెలియవచ్చింది. దీనికి రు. 2.3 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వెయ్యబడింది. నిర్మించాలనుకొన్న 150 మైళ్ల అస్సాం - త్రిపుర మీటర్ గేజ్ రైలు లింకులో యిది మొదటి భాగం దాదాపు మిలియను వరకూ జనాభా ఉన్న త్రిపురాలో ఇది మొట్టమొదటి యినుపదారి. (నెఫెన్)

సమితి కార్యదర్శి నియామకానికి అవరోధం తొలగింపు

సమితినుండి ఉపసంహరణకు దక్షిణాఫ్రికాలో ఉద్యమం?

రాగలదని విదేశాంగమంత్రి ఎరిక్‌లో అభిప్రాయం

న్యూయార్క్, అక్టో 13

ఐక్యరాజ్యసమితిలో దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ కావించబడిన తీర్మానంవలన సమితినుండి దక్షిణాఫ్రికా వైదొలగాలనే ఉద్యమం దక్షిణాఫ్రికాలో ఉద్భవించగా ప్రబలగలదని తాను గట్టిగా భావిస్తున్నానని దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి ఎరిక్ లో ఇక్కడ విలేఖరులతో అన్నాడు.

దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానాన్ని సమర్థిస్తూ సమితిలో ఎరిక్ లో కావించిన ఒక ప్రసంగం కారణముగా ఆయనను, ఆయన ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ సమితి ఒక తీర్మానం చేసిన విషయం పాఠకులెరిగినదే.

అయితే దక్షిణాఫ్రికా ప్రభుత్వం దేశంలోనెలరేగే ఉద్యమానికి లొంగుతుందా లేదా అనేది వేరేవిషయమని ఎరిక్ ప్రస్తావించాడు. తాను సమితి సమావేశాలకై న్యూయార్కు వచ్చేముందు అనేక సమావేశాలలో దక్షిణాఫ్రికా సమితిలో ఎందుకు ఉన్నది అని ప్రశ్నించడం జరిగిందనీ ఏదయినా సమితిలో దక్షిణాఫ్రికా అస్తిత్వము అసాధ్యమనిపించే పరిస్థితి వాటిల్లితే తప్ప తనంతతానుగా దక్షిణాఫ్రికా వైదొలగదని చెప్పానని ఎరిక్ అన్నాడు. ఇటువంటిపరిస్థితిలో సమితి తీర్మానం ఎలాంటి ప్రభావాన్ని చేయగలదో తాను చెప్పజాలనన్నాడు.

సమితిలో జరిగినదంతా తమప్రధాని డా॥ హెన్రిక్ వెర్వోర్డుకు తాను నివేదించగా, ఆయన విధానాన్ని పూర్తిగా సమర్థిస్తూ జవాబు పంపినట్లు కూడా ఎరిక్ లో చెప్పాడు.

నెహ్రూ కారుక్రింద చావదలిచిన నిరుద్యోగి

అలహాబాద్, అక్టో 13

ఈఉదయం ప్రధాని శ్రీ నెహ్రూ నగరంలోకి వస్తున్నప్పుడు ఆయనకారు క్రిందపడడానికి ప్రయత్నించిన ఒక యువకుని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈతడు పోలీసుల గస్తీ రేఖలనుదాటత్రోసుకొనిపోయిరోడ్డుమీద ప్రాణాచారంపడ్డాడు. నెహ్రూ కారు ఆగిపోయింది. తాను ఉద్యోగంసంపాదించలేక పోయినందున నిరాశతో ప్రాణాలు తీసుకోదలచానని తనపేరు ఇషాక్ అహ్మద్ అని ఆతడుతెలిపాడు.

సిరియాకు బ్రిటన్ పరిగణన

డెమాస్కస్, అక్టో 13

సిరియా ప్రభుత్వాన్ని గురిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం నేడొక అధికార ప్రకటన చేసింది. డెమాస్కస్‌లోని బ్రిటిష్ కాన్సులుజనరల్ గేహామిల్టన్ క్లార్క్ బ్రిటిష్ రాయబార కార్యాలయపు ఛార్జిడి అఫేర్స్‌గా నియమింపబడ్డాడు.

సోదరి సహితముగా నెహ్రూ అలహాబాద్ రాక

తన నియోజకవర్గంలో వరదపాలయిన ప్రదేశాల పరిశీలన

అలహాబాద్, అక్టో 13

భారతప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం 9-35లకు తనసోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తోసహా విమానంలో అలహాబాద్ వచ్చారు. తన పార్లమెంటరీ నియోజక వర్గంలో వరదపాలయిన కొన్ని ప్రాంతాల నాయన నేడుదర్శించి రేపుకలకత్తా వెళుతారు. ఈ ఉదయం జోరున వానపడుతున్నప్పటికి ప్రధానికి స్వాగత మిచ్చేందుకు వందలాది ప్రజలు బందాలి విమానస్థావరానికి వచ్చారు హోంమంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి, అలహాబాద్ మేయర్ స్థానిక కాంగ్రెసు ప్రముఖులు "జై" ధ్వానాల మధ్య స్వాగత మిచ్చారు. శ్రీ నెహ్రూ సోదరి సహితముగా 8 మైళ్ళ దూరము గడిచి తమ "ఆనందభవనం" చేరుకున్నారు.

పాలసీలపై ఎల్. ఐ. సి. బోనస్

బొంబాయి, అక్టో 13

పూర్తి జీవిత పాలసీలకై వెయ్యికి ఏడాదికి రు. 16 అండోమెంట్ అస్యూరెన్స్ పాలసీలపై వెయ్యికి ఏడాదికి రు. 12-80 న. పై. చొప్పున 1957 మరియు 1959 వాల్యుయేషన్ లపయి లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు బోనసులప్రకటించారు

రష్యా 'కార్యదర్శితయ' ప్రతిపాదన ఉపసంహరణ

న్యూయార్క్, అక్టోబర్ 13

సమితి కార్యదర్శి వర్గంలో వీటో ఉండటానికి వీలు లేదని ప్రధాన కార్యదర్శి స్థానే తాత్కాలికమైన ఏర్పాటును చేయుటకై తన కార్యదర్శిత్రయ ప్రతిపాదనను విరమించుకుంటున్నటులు నేడు సోవియట్ రష్యా ధ్రువపరచింది.

రష్యా ఇట్టి నిర్ణయాన్ని తీసుకోవడమువల్ల హామర్ షెల్డు మృతి వల్ల ఏర్పడిన ఖాళీని పూర్తిచేసేందుకై సాగుతున్న కృషికి ప్రధానమైన ప్రతిబంధకం తొలగింది.

భారీవర్షాలకు మధ్య ప్రదేశ్‌లో 53 గురు మృతి

47 లక్షల విలువగల ఆస్తినష్టం

భోపాల్, అక్టో 13

ఈయేడాది భారీవర్షాలవల్ల మధ్య ప్రదేశ్‌లో మొత్తం 53 గురు చనిపోయారనీ 2500 పశువులు మరణించాయనీ అధికార సమాచారం ద్వారా తెలిసింది.

21 జిల్లాలలోను 720 గ్రామాలకు యీ వర్షాలతాకిడి తగిలి 23000మంది నష్టపోయారనీ 12470 ఇండ్లు దెబ్బతిన్నాయనీ మొత్తం 46.85 లక్షల విలువగలఆస్తి నష్టమయిందనీ కూడా తెలుపబడింది.

వరదబాధితుల నిమిత్తం మధ్య ప్రదేశ్ ప్రభుత్వం 6 లక్షల 13వేల 80 రుంజూరుచేసింది. ఋణాలుగా ఇవ్వడానికి మరో లక్ష92వేలు మంజూరయ్యాయి. ఇవికాక ప్రధాని సహాయతా నిధినుండి 30 వేలు గవర్నర్ సహాయతా నిధినుండి 31వేలు కూడా ఇవ్వబడ్డాయి. ప్రజల నుండి కూడా రు. 82994లు విరాళాలుగా వసూలయ్యాయి.

అల్జీరియా స్వాతంత్ర్య సాధనకు అదను

నవంబరు 1గా పేర్కొంటూ

తాత్కాలిక ప్రభుత్వ ప్రకటన

ట్యూనిస్, అక్టో 13

తక్షణమే ఫ్రెంచి అధికారులతో సంప్రదిం. పులు జరుపడంద్వారా అల్జీరియా స్వాతంత్ర్యసాధనకయి నవంబర్ 1ని జాతీయదినముగా పరిగణిస్తూ అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

అల్జీరియా విప్లవం ప్రారంభమయి నవంబరు 1కి 7 సంవత్సరాలు నిండుతాయి.

పిల్లల భాషావిజ్ఞానం!

హైదరాబాద్, అక్టోబర్ 13

ఎక్కువ ఇబ్బంది లేకుండానే తమ పిల్లలు ఆరు భాషలు మాట్లాడగలరని కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప గత రాత్రి ఇక్కడ తెలిపారు. నృపతుంగ హైస్కూలు మేనేజిమెంట్ వారు తమ గౌరవార్థం ఇచ్చిన విందులో మాట్లాడుతూ పిల్లలు సులభముగా ఎన్ని భాషలనైనా నేర్చుకోగలరని అన్నారు.

తమ ఇంట్లో వంటమనిషిది తమిళం కావున తమిళం తమ పట్టణం కోలార్‌లో పొరుగు ఇండ్లవారు తెలుగువారు కావున తెలుగు కాన్వెంట్‌లో ఇంగ్లీషు ప్రస్తుతము కొంత కాలముగాధిల్లీలోఉంటున్నందువల్ల హిందీ వంజాబీలు నేర్చుకున్నారని మాతృభాష కన్నడం ఎలాగూ వచ్చని ఈ విధముగా పిల్లలు ఆరుభాషలు నేర్చుకున్నారని వెల్లడించారు.

తొలి రోదసి యాత్రీకునికి జబ్బు

జినోవా (ఉత్తర ఇటలీ), అక్టోబరు 13

ప్రపంచ ప్రథమ రోదసి యాత్రీకుడు యూరీగగారిన్‌కు నిర్ధారణ చేయరానట్టి వ్యాధి సోకిందని ఇటలీలోనిసోవియట్ రాయబారి సెమన్ కొజెరెవ్ గతరాత్రి తెలిపారు. రోదసి యాత్రీకులుగూడా వ్యాధులకు అతీతులు కారన్నారు. గగారిన్‌కు క్రిస్టఫర్ కొలంబస్ మెడల్ బహూకరింపబడవలసి ఉండగా ఆతనిపక్షాన ఈరాయబారి స్వీకరించాడు.

నవంబర్ లో శ్రీ పాటిల్ రోం ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13

నవంబరు 4నుండి 24వరకు రోంలో జరిగే ప్రపంచాహార వ్యవసాయ సంస్థ 11వ సమావేశానికి భారతప్రతినిధివర్గ నాయకుడుగా కేంద్రాహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యవహరిస్తారు ప్రత్యామ్నాయ నాయకుడుగా పాటియాలా మహారాజా ఉంటారు.

కాంగ్రెస్ వాదులు విభేదాల విడనాడాలి

అలహాబాద్‌లో ప్రధాని నెహ్రూ అభ్యర్థన

అలహాబాద్, అక్టోబర్ 13

కాంగ్రెస్ వాదులు తమవిభేదాల వదలుకొని సంస్థను బలపరచాలని ప్రధాని నెహ్రూ నేడు కోరారు.

ఆనందభవన్‌లో అలహాబాద్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల సమావేశములో ప్రసంగిస్తూ వ్యక్తి ప్రయోజనాలకన్నా సంస్థ ప్రయోజనాలకు ప్రాధాన్యము ఇవ్వాలని ప్రధాని అభ్యర్థించారు. కాలగమనాన్నిబట్టి మారాలని కోరుతూ దేశప్రగతికి సోషలిజం మరియు పంచాయత్‌లు ప్రాతిపదికలని ఈ రెండు ప్రాథమిక అంశాలు లేనిది శాంతి సాధింపబడదని పేర్కొన్నారు వీరు.

ఈమధ్య యు పి. లో జరిగిన మతకలహాల ప్రస్తావిస్తూ ప్రధాని నెహ్రూ ప్రజలు వీనిని లక్ష్యపెట్టకుండుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి సంఘటనలు నిగ్గుచేటని దేశ ప్రయోజనాలకుభంగకరమైనవని తెలిపారువీరు. కాంగ్రెస్ వాదులలో ఐక్యతా సాధనకు పి.సి.సి. అధ్యక్షులు ఎ పి. జైన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు ఇక్కడి కాంగ్రెస్ వాదులలో ఆరోగ్యకరమైన ఐక్యభావం ఏర్పడుతున్నదని వచ్చే ఎన్నికలకై అభ్యర్థుల నిర్ణయంలో ఎట్టి గ్రూపు వివక్షతలకు తావుండరాదని వారించారు.

నవంబరు4న శ్రీనెహ్రూ యు. ఎస్. ప్రయాణం

19వ తేదీవరకు ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 13

ప్రధాని నెహ్రూ నవంబర్ లో పదిరోజులు యునైటెడ్ స్టేట్స్ పర్యటనలో ఉంటారు. నవంబరు 4వ తేదీన బొంబాయినుండి లండన్‌కు వెళ్తారు. ఆ సాయంత్రము బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌ను కలుస్తారు. నవంబర్ 5వ తేదీన న్యూయార్కుకు వెళ్ళుతారు.

యునైటెడ్ స్టేట్సులో ప్రధాని నెహ్రూ ఉండే పదిరోజులలో వాషింగ్టన్, లాస్ ఏంజిల్స్‌లకు వెళ్ళుతారు.

14వ తేదీన యునైటెడ్ స్టేట్సు నుండి మెక్సికో బయలు దేరుతారు. మెక్సికోలో 17వ తేదీన బయలుదేరి రెండు రోజులలో ఢిల్లీ చేరుకోగలరు.

.....

రైల్వేలకు ప్రపంచబ్యాంకుఋణం

న్యూఢిల్లీ, అక్టోబరు 13

భారత రైల్వేల అభివృద్ధి నిమిత్తమై ప్రపంచ బ్యాంకు రు 28.75 కోట్లు (50మిలియన్ డాలర్లు) అప్పు ఇచ్చినటులు నేడు అధికారింగా ప్రకటితమైంది. ఈ అప్పును 21 వర్షాలపై తీర్చాలి వడ్డీ నూటికి రు. 5 3/4 ఇందులో బ్యాంకు ప్రత్యేక రిజర్వునిధికి చెందాల్సిన ఒక శాతము కమీషన్ కలదు రైల్వేలు విదేశాలనుండి దిగుమతి చేసుకొనే సామగ్రికై ఈ ఋణము వాడబడుతుంది.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి

ఖమ్మం, అక్టోబరు 13

తీవ్రమైన గాయాలతో నిన్నమధిర ఆస్పత్రిలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నివాసరెడ్డి కానిస్టేబుల్ వీరాస్వామి చేర్చబడినారు.

వీరు ఎర్రుపాలెంలో ఒక దొంగ సారాభట్టిని పట్టుకోబోగా వారిపై ఇతరులు చేయిచేసుకున్నారు.

నేపాల్-చైనా సరిహద్దు ఒప్పందం

ఎవరెస్టు, తదితర పర్వత శ్రేణులపై ఉభయ దేశాల క్లెయిముకు అవకాశం

కాట్మండు, అక్టో 13

చైనా-నేపాల్ మధ్య కుదిరిన సరిహద్దు ఒప్పందంలో నేపాల్‌గాని అటు చైనాగాని ఎవరెస్టు తదితర పర్వతాలగూర్చి తమ క్లెయిముల తగ్గించుకోలేదని స్పష్టపడుతున్నది.

నేటి ఉదయం ఈ ఒప్పందం వివరాలు ప్రచురింపబడినవి:

ఈ దేశాల మధ్య సరిహద్దు రేఖ చొటియు పర్వతం, ఖిరే లంగూర్ పర్వతంసాగర్ మాత(ఎవరెస్టు)లోనెలనుండి మకాలుపర్వతం మీదుగా అగ్నేయముగా పోయి తర్వాత తూర్పుదిక్కుగా పర్వత సానువుల వెంబడి పెప్లికనుమవరకు వెళ్ళుతుంది. పర్వతాల అచలబట్టే సహజంగా ఈ సరిహద్దు నిర్ణయించబడింది. పద్దెనిమిది నెలల క్రితం కాట్మండుకు చైనా ప్రధాని చౌఎన్‌లై వచ్చినప్పుడు ఈ పర్వతాలు సరిహద్దుగా చూపిన నేపాల్ పటాన్నే అంగీకరించాం. పెకింగ్ లో ఈనెల 6వ తేదీన సరిహద్దు ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాతనే ఇది అమలులోనికి వచ్చింది.

ఈ ఒప్పందంలో ఎవరెస్టు వివాదాన్ని గూర్చి ఎట్టి ప్రస్తావన లేదు. కాని ఈ ఒప్పందంలో చూపబడిన భౌగోళిక స్థితినిబట్టి ఎవరెస్టు పర్వతము రెండు వైపుల నుండి ఉభయ దేశాలు ప్రవేశించడానికి హక్కునుకల్గి ఉన్నాయని స్పష్టమవుతున్నది. ఎవరెస్టుపర్వతంవలెనే మిగతా చొటియు, మకాలు, లోత్సె, గౌరిశంకర్ పర్వతాలు విభజింపబడినవి ఈదేశాల సరిహద్దు రేఖ వీనిగుండా పోతుంది.

జూన్‌లో విద్యుదుత్పత్తి

నిరుటికంటే 14 శాతం హెచ్చు

న్యూఢిల్లీ, అక్టో 13

భారత దేశంలోని పబ్లిక్ విద్యుత్కేంద్రాలు 1961 జూన్‌లో మొత్తం 1,55,93 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశాయి. అందులో 1,32,69 లక్షల కిలోవాట్ల విద్యుత్తును వాడకందార్లకు విక్రయించారు.

1960 జూన్‌లో 1,36,21 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగా, 1,13,39 లక్షల కిలోవాట్ల విద్యుత్తు వాడకందార్లకు విక్రయించబడింది

దీనినిబట్టి విద్యుదుత్పత్తి సాలుసరి పెరుగుదల దాదాపు 14 శాతమని తెలుస్తోంది.

పబ్లిక్ విద్యుత్ సరఫరా సంస్థలవద్ద నుంచి అందిన 1,018 పట్టికలు ఆధారముగా 1961 జూన్ నెలవిద్యుదుత్పత్తి వివరాలు ప్రకటించబడ్డాయి.

సహకారంపై సెమినార్

నవంబర్ 25న ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, అక్టో 13

గన్‌ఫౌండ్రీలోని హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ ఆవరణలో నవంబరు 25వ తేదీ ఉదయం పదిగంటలకు 'సహకారం'పై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సెమినార్‌కు ప్రారంభోత్సవంచేస్తారు. సహకార దేవాదాయశాఖా మంత్రి శ్రీ కె. చంద్రమౌళి దీనికి అధ్యక్షత వహిస్తారు. ఈ సెమినార్ మూడు రోజులపాటు సాగుతుంది తుదినాటి సమావేశానికి లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు.

సమితిలో సిరియా సభ్యత్వం

న్యూయార్క్, అక్టో 13

సమితి జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎమ్ మాంగ్లిస్లిమ్ ఐక్యరాజ్య సమితి స్థానిక దేశాలలో సిరియా ఒకటి కావున సమితిలో దానిపూర్వ స్థానాన్ని అది ఆక్రమించుకునే అధికారాన్ని కల్గిఉన్నదని అధిక సంఖ్యాక సభ్యులు అభిప్రాయాన్ని కల్గి ఉన్నారని ప్రకటించారు.

సిరియా తిరిగి చేరికతో సమితి సభ్యత్వం 101 కి పెరుగుతుంది.

వన్యమృగ సంరక్షణ సలహా సంఘం

హైదరాబాద్, అక్టో 13

వన్యమృగ సంరక్షణ సలహాసంఘములో ఉన్న ఎక్సుఅఫీషియో సభ్యుల సంఖ్యను 8 నుండి 10కి పెంచాలనీ, మత్స్యశాఖా డైరెక్టరును జంతుప్రదర్శనశాల ఎక్సు అఫీషియో డైరెక్టరుగా నున్న అటవీశాఖ ముఖ్యసంరక్షణాధికారిని ఎక్సు అఫీషియో సభ్యులుగాచేర్చుకోవాలని ప్రభుత్వము ఆదేశించింది. సంఘము అధికార సభ్యుడుగా ఉన్న పశుపోషణ, మత్స్యశాఖా డైరెక్టరు పదవిని పశుపోషణశాఖా డైరెక్టరుగా మార్చాలని ప్రభుత్వము ఆదేశించింది.

పంచాయతీ అధ్యక్షునితొలగింపు

హైదరాబాదు, అక్టోబరు 13

కృష్ణాజిల్లా, విజయవాడతాలూకా వెల్వడం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, 1961అక్టోబరు 26వ తేదీనుంచి అధ్యక్ష పదవినుంచి తొలగించడానికి స్థానిక పరిపాలనశాఖ డైరెక్టరు ఉత్తర్వు చేశారు.

ధారాళంగా డాక్టరేట్లు ప్రసాదించేపద్ధతి

యు.పి. గవర్నర్ విమర్శ: యూనివర్సిటీలు శాస్త్రీయ రంగానికి ప్రాధాన్యమివ్వాలని సూచన

అహ్మదాబాదు అక్టో 13

తమ తమ ముద్రలువేసి విడువలు చేయబడే మానవ యంత్రాలను తయారుచేసే ఫ్యాక్టరీలుగాను, కేవలం విద్యార్థులు పుస్తకాలు చదువుకోడానికి టిప్పర్లు వాటిని చెప్పడానికి సమకూడే సంస్థలుగానుతయారుకాకుండా భారత దేశంలోనివిశ్వవిద్యాలయాలు జాగ్రత్త పడాలని యు పి. గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు ఈసాయంత్రం గుజరాత్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో హెచ్చరిక చేశారు

సాంకేతిక నైపుణ్యం, మానవజాతి నెదుర్కొంటున్న సమస్యలఅవగాహన శక్తిగల శాస్త్రజ్ఞులు, సాంకేతికజ్ఞులు, పరిపాలకులు, నిర్వాహకులు నేటిమన దేశానికి అవసరమని డా॥ రామకృష్ణరావు పేర్కొన్నారు. అందువల్ల దేశంలో సాగే విద్యా విషయక కృషి ఏదైనప్పటికి విస్తరణ దృష్టి సామర్థ్య దృష్టి కలిగిఉండాలని ఆయనకోరారు. నాణ్యతలో అభివృద్ధికి సంఖ్యాబాహుళ్యము ఎన్నడూ ప్రత్యామ్నాయం కాజాలకపోగా విద్యాస్థాయి పడిపోవడానికి తగు హేతువు అవుతుందని కూడా ఆయన అన్నారు.

మన దేశ జనాభాకు లేదా మన యూనివర్సిటీల ద్వారా విద్యపొందిన వారి సంఖ్యకు అనుగుణంగా మానవ విజ్ఞాన వికాసాలకు దోహదపడే శాస్త్రీయ పరిశోధనా కృషిని మన వారు ప్రదర్శించలేదనే తానెప్పుడు విచారపడుతూ ఉంటాననీ కాగా మన యూనివర్సిటీలుప్రధానంగాశాస్త్రీయ పరిశోధనలపట్ల దృష్టి ఉంచాలనీ డా॥ రామకృష్ణరావు తమ స్నాతకోపన్యాసంలో సూచించారు

మన యూనివర్సిటీల్లో అధికసంఖ్యలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డాక్టరేట్ డిగ్రీలు ప్రసాదించడం చాలా అలవాటై పోయిందనీ వారి విజ్ఞానం వారి కృషి నాణ్యతలకు ఈ డాక్టరేట్ల డిగ్రీల ప్రదానం అనుగుణంగాఉన్నట్లు తోచదనీ కూడా డా॥ రామకృష్ణరావు విమర్శించారు

మానవుడు సమగ్రవ్యక్తిత్వానికి పెంపొందాలంటే శాస్త్రీయ సాంకేతిక ప్రగతి ఆర్థిక ప్రణాళికా కృషి ముఖ్యమనీ విస్మరించరాదని ఆయన అన్నారు. ప్రపంచ గమనానికి అనుగుణముగా ఉపయోగకరులైన పౌరులుగా విద్యార్థులు తయారు కావడానికి సరైన విద్యను మన యూనివర్సిటీలు అందజేయాలని ఆయన ఆశించారు.

వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగాలకు అమెరికా ఆలోచన

రష్యా ఇలాగే సాగిస్తే తప్పక పోవచ్చునని నోటీస్

న్యూయార్కు, అక్టో 13

రష్యాతన అణ్వస్త్రాల ప్రయోగాన్ని వాతావరణంలో ఇప్పటివలెనే కొనసాగిస్తూండేట్లయితే తానుకూడా వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగాలకు పూనుకోవాల్సి రాగలదని ఒకనోటీసు నిన్న అమెరికా అందజేసింది.

సమితి రాజకీయోప సంఘానికి ఈ నోటీసును అమెరికా ప్రతినిధి ఆర్థర్ డీన్ అందజేశాడు. ఈతడే జెనీవాలో విఫలమయిన అణ్వస్త్రప్రయోగ నిషేధ చర్చలకు అమెరికా ప్రతినిధి వర్గనాయకుడుగా హాజరయ్యాడు.

ప్రస్తుతం అమెరికా భూగర్భములోనే ప్రయోగాలు సాగిస్తున్నది.

పాలెం, నిసాల్‌పూర్ వాగులపై వంతెనలు

నిర్మించాలనీ, రామగుండం- నిజామాబాద్ రైల్వేలైను ఆవశ్యకమనీ జగిత్యాల మున్సిపాల్టీ తీర్మానం

(మావిలేఖరి)

నిజామాబాద్, అక్టో 13

కరీంనగర్ జిల్లాలోని జగిత్యాలపట్టణ పురపాలకసంఘం సమావేశమై రామగుండం నిజామాబాద్‌ల మధ్య రైల్వేలైను ఆవశ్యకతను ప్రభుత్వదృష్టికితెస్తూ తీర్మానించారు.

రామగుండం- నిజామాబాద్‌ల మధ్య రైల్వేలైనుగురించి ఇంతకు పూర్వం సర్వేపని ప్రారంభించియున్నారుకూడా. ఈరైల్వేలైనును మూడవ ప్రణాళికలో చేర్చవలయునని కేంద్రప్రభుత్వమును కోరుతూ జగిత్యాల పురపాలక సంఘం తీర్మానించింది.

నిజామాబాద్- జగిత్యాల మధ్యనున్న పాలెంవాగుపై హైదరాబాద్-కరీంనగరుల మధ్యనున్న నిసాల్‌పూరువాగులపై వంతెనలు నిర్మించుటకు పూనుకొనవలయునని రాష్ట్ర ప్రభుత్వమును అభ్యర్థిస్తూ మరోతీర్మానం కావించబడింది.

నిజామాబాదుజిల్లాలో నిర్మించబోవు పోచంపాడు ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా రూపొందించుటకు రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి అప్రాజెక్టును మూడవ ప్రణాళికలో చేర్చునట్లు చూడవలయునని కూడా తీర్మానములో పేర్కొనబడినది.

చిత్తరంజన్‌కు నెహ్రూ రాక

చిత్తరంజన్, అక్టో 13

పనాగర్‌నుండి ఇక్కడికి ప్రత్యేక రైలులో రేపుమధ్యాహ్నం ఒకరోజు మకాంపై ప్రధాని నెహ్రూ ఇక్కడికి వస్తున్నారు. వీరు చిత్తరంజన్ లోకోమోటివ్స్‌లోనిర్మించబడిన తొలి ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌కు ప్రారంభోత్సవం చేయగలరు.

కాంగో వ్యవహారాల్లో 6 విదేశాల జోక్యం

లేకుంటే పరిస్థితులు కుదుటబడేవేనని కేంద్ర కాంగో ప్రతినిధి వెల్లడి

న్యూయార్కు, అక్టో 13

కాంగోవ్యవహారాల్లో జోక్యం కలించుకోడం మానివేసి బెల్జియం, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, పోర్చుగల్, బ్రిటన్, రొడీషియా ఫెడరేషన్, న్యాసాలాండ్‌లు వైదొలిగితే తప్పక అన్ని పరిస్థితులూ కుదుటబడి శాంతి పర్వడగలదని కాంగో కేంద్రప్రభుత్వ ప్రతినిధి లూయీ ఎన్ డొంకిన్ నిన్న ఐక్యరాజ్యసమితిలో పేర్కొన్నాడు.

ఈ దేశాలన్నీ కాంగో వ్యవహారాల్లో జోక్యం కలిగించుకుంటుంటే అమెరికా, రష్యాలు ఏమీ పట్టనట్టు వ్యవహరించడాన్ని కూడా ఆతడు విమర్శించాడు.

నిన్న ఎన్‌డుకిన్ సమితి బడ్జెటరీ కమిటీలో ప్రసంగించినప్పుడు ఈ విషయాన్ని వెల్లడిస్తూ హామర్షెల్డు మరణానికి బ్రాజ్‌విల్ ప్రభుత్వమే కారణమని తమ దేశం భావిస్తున్నదని ప్రకటించినప్పుడు అధ్యక్షుడు ఇంచుక మందలించాడు కూడా.

ఆదర్శ హైదరాబాదు

హైదరాబాదు, అక్టో 13

దేశ ఐక్యత పరిపోషణకై విభిన్న సాంప్రదాయాలు భాషలు మతాలు గలవారు కలసి ఉండగలిగేట్టి వాతావరణాన్నిపరిపోషించాల్సినవఆవశ్యకత కలదని హైదరాబాద్ పట్టణం ఇందుకు ఆదర్శంగా ఉన్నదని కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీఎమ్.వి. కృష్ణప్ప గత రాత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా అల్పసంఖ్యాకుల ఉదాత్తంగాసమభావంతో చూస్తుండటాన్ని ప్రశంసించారు.

ఇవి పండుగ రోజులు

దర్శించండి:

జపహర్ బ్రదర్స్

బట్టలదుకాణం

మొదటి అంతస్తు, సుల్తాన్‌బజార్ స్క్వేర్, హైదరాబాద్.

చీరెలు, చోళీ కణుములు, షర్టింగ్సు, స్యూటింగ్స్ లను నూతనముగా వచ్చిన మా స్టాకునుండి యెన్నుకొనండి.

(B.A.P.)

నలకంఠం నరసములు

సిల్క్ మరియు చేనేత బట్టల దుకాణం

కోఠి, సుల్తాన్ బజారు, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్

దసరా మరియు దీపావళికి

గొప్ప స్టాకు వచ్చినది.

అన్నిరకముల చీరెలు, ఇతర దుస్తులు.

ఫోన్: 4907 — టెలిగ్రామ్: కాంత్ — స్థాపన: 1914

డాక్టర్ లుఖ్మాన్ గారి నుండి

నేను స్వంతం తీసుకున్న కంటి జోడువల్ల పొందిన అనుభవము వారి సామర్థ్యమునకు నిదర్శనము.

మదదుగార్ కోశ్వాల్ (సాక్ మినార్ ప్రాంతం) శ్రీ అర్ పద్మారెడ్డిగారిట్లు వ్రాయుచున్నారు. లోగా నేను నా కంటి పరీక్ష అనేక సమర్థులగు నేత్ర వైద్యులచే పరీక్షింపజేసితిని. వారి సలహాపై అనేక కంటి జోళ్ళు వాడితిని కాని నాకు నమ్మకమే పించలేదు. తుదకు నేను డాక్టర్ లుఖ్మాన్ గారి నూతన షోరూం "జనతా ఆప్టిషియన్" నిజాం సాహెబ్ రోడ్ కుపోయి పరీక్ష చేయించితిని. వారు ఎంపిక చేసిన కంటిజోడు వాడగా చాల శ్రేష్ఠమైనవిగా అనుభవము పొందితిని. నా కనువరుసనవి లభించినందుకు చాల సంతసమైనది. డాక్టర్ గారి నైపుణ్యము చాల గొప్పది.

నేనే కాదు.

నా కూతురు డాక్టర్ లుఖ్మాన్ గారిచే తన నేత్రపరీక్ష చేయించుకొని వారిచ్చిన కంటిజోడు వాడగా చాల దినములనుండి గలతలనొప్పి నివారణ అయినది. డాక్టర్ లుఖ్మాన్ గారి సలహాలకు కృతజ్ఞతలు. వారి విద్యలో ఇతోధిక అభివృద్ధికై ఆకాంక్షిస్తున్నాను.

తేది. 12-9-61

సం॥ ఆర్. పద్మారెడ్డి.

మీరును తమ కండ్ల రక్షణకై తగు కండ్లజోడు పొందుటకు దేశపు ప్రఖ్యాత డాక్టర్ సలహా పొందండి.

(సంస్థ)

12 వ సప్తాహము వారము

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కలసివుంటే కలదు సుఖం

(తెలుగు)

డా॥ యన్. టి. రామారావు, సావిత్రి, యస్. వి. రంగారావు, రేలంగి, సూర్యకాంతం.

ఒకే పర్యాయం:

రీగల్ రహత్

హైదరాబాదు ముషీరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్.

—నవయుగ విడుదల.

అ ఖ రి

4 రోజులు

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3.00, 6-15, 9-30

12 వ వారం!

న్యూ సుదన్ - గుల్బర్గా

8 వ వారం!

శ్రీ శాయ్ టాకీస్ - బోల్లారం.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

స్వతంత్రపార్టీ:ఎన్నికలు

బొంబాయి, అక్టోబర్ 13

వచ్చేఎన్నికల్లో స్వతంత్రపార్టీ 13 పార్లమెంటుస్థానాలకు దాదాపు 5,0 సెంట్లి స్థానాలకు పోటీ చేస్తుందని శ్రీ కె. ఎమ్ మున్షీ నిన్న తెలిపారు. మపార్టీ ఎన్నికల ప్రచారానికై రు. 0లక్షల నిధిసేకరించగలదన్నారు.

క్లవ సం॥ ఆశ్వయుజ శు॥ పంచమి రా 1-16 జ్యేష్ఠ తె 5.1 ఉ వ 10 39 మే: 12-15 వరకు (శాలివాహన శకము: 23-7-1883) 14-10-1961 శనివారము

"వినుత జ్ఞానాభ్యాసంబున సమధిక జాగరత్వముం బడసి సకృజ్జనితం బగు నిద్రాభరమునఁ బొందును యోగి యదియుఁ బోద్రోచుఁ దుదిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

14 అక్టోబర్ 1961

శని వారము

రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు

—(o)—

భారత దేశములోని నలుమూలల నుండి ప్రణాళికా బద్ధమైన ఆర్థిక పురోగతి ఫలితాలు వెలువడుచున్నవి. పారిశ్రామిక రంగములో, వ్యావసాయిక రంగములో స్వాతంత్ర్యానంతరము ముఖ్యముగా గడచిన పది సంవత్సరముల ప్రణాళికా కాలమున జరిగిన అపూర్వమైన అభివృద్ధి వాస్తవిక దృష్టిగల వారందరికి ఆశ్చర్యానందములను కలిగించగలదు. పొరుగింటి పుల్లకూరను గోరంతలు కొండంతలుచేసి వర్ణించి తన్మయత్వమును చెందుకొందరు ప్రబుద్ధులు వొక్కసారి కన్నులు తెరచి మహోద్ధృతముగ సాగిపోవుచున్న నవభారత నిర్మాణమును వీక్షించినచో కొంత జ్ఞానోదయమును కలుగగలదు. త్రాగుటకు మంచినీరు కూడలభ్యముకాని మండుటెడారులలోను, ఇసుక తుఫానులు భీకర ప్రళయ నృత్యముకావించు నిర్జల భూములలోను బ్రహ్మాండమైన బహుళార్థసాధక ప్రాజెక్టులను నిర్మించి సస్యశ్యామలమైన క్షేత్రములను వెలయించు ప్రయత్నములు భారత ప్రజలందరికి మహోత్సాహమును కలిగించగలవు.

రాజస్థాన్ ఎడారిని నందనవనముగా మార్చివేయు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు ప్రారంభోత్సవము ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణగారిచే జరుపబడినది. రావి, బియాస్ నదులపై నిర్మించబడిన యీ ప్రాజెక్టువలన ఎరుబది లక్షల ఎకరముల ఎడారి భూమికి నీటి వసతి యేర్పడి వ్యవసాయము లభివృద్ధి చెందగలదు. వ్యవసాయముతోపాటు పరిశ్రమలు, పశుపోషణ, అడవులు కూడ పెంపొందగలవు. ఈ ప్రాజెక్టు ప్రాంతమున పట్టణాలు పల్లెలు కొత్తవి యేర్పడి విద్యా, వైద్య సౌకర్యాలు అభివృద్ధిచెంది ఆధునిక ప్రపంచముతో సంబంధములు కల్పించబడగలవు. రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టు నీరు పూర్తిగా సద్వినియోగమైనపుడు యీతవరకు యెడారిగానున్న ప్రాంతము సమస్త భారతదేశము కు ధాన్యాగారముగ ఉపయోగపడు అవకాశములున్నవి. వచ్చే యిరువది సంవత్సరముల కాలములో పదివేల చదరపు మైళ్ళ వైశాల్యము కలిగిన రాజస్థాన్ ఎడారి సస్యశ్యామలము సుజలము, సుఫలము కాగలదు. అప్పుడు ప్రస్తుతము ఆ ప్రాంతమున నివసించుచున్న ప్రజలకన్న ఇరువదిరెట్లు యెక్కువ మందికి జీవన వసతి యీ ప్రాజెక్టు ప్రాంతమున యేర్పడగలదని అంచనా వేయబడుచున్నది.

రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు రాజస్థాన్ రాష్ట్రములో నిర్మించబడినప్పటికిని అది భారతదేశీయులందరును గర్వించదగిన జాతీయ ప్రాజెక్టు. రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు నిర్మాణము అన్నిదశలలోను పూర్తియైనప్పుడు అది ప్రపంచ మంతటిలోనుపొడవైన, పెద్దదైన ప్రాజెక్టుగా పరిగణించబడగలదు. ఇంతటిబ్రహ్మాండమైన ప్రాజెక్టునునిర్మించుటలో వీలయినంత యెక్కువ పొదుపు చేయబడినటుల తెలియుచున్నది. ఇది ప్రశంసించదగిన విషయము. ప్రాజెక్టు నిర్మాణమును పర్యవేక్షించిన అధికారులను, నిర్మాణమును సాగించిన ఇంజనీయర్లను, విశేషించి ఇంజనీయరు శ్రీకుస్వర్ సేన్‌ను మరియు పనివారిని యీ విషయమున అభినందించవలసియుండును. ఇదివరలో కొన్ని చోట్లదు బారా చేయబడినటుల ఆరోపణలు జరిగియుండెను. కాని యీప్రాజెక్టు నిర్మాణము ఆదర్శవంతముగా జరుగుట గమనించదగిన విశేషము. ఇతర రాష్ట్రములయందు ఉన్నతమైన ప్రాజెక్టులను, పరిశ్రమలను నిర్వహించు అధికారులు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు నిర్మాణపు అనుభవములను గ్రహించి లాభము పొందవచ్చును.

ఉపరాష్ట్రపతి చెప్పినట్లు యింతవరకు వీరోచిత గాథలకు పేరుమోసిన రాజస్థాన్ యిక భారతదేశ ఆర్థిక రంగమున ప్రముఖమైన పాత్ర వహించగలదు. ప్రణాళిక విజయము దేశ ప్రజల సమైక్యతవలన మాత్రమే సాధ్యపడగలదు. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రముల మధ్య యేర్పడిన సహకార, సమన్వయ భావము వలననే రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు నిర్మాణము సాధ్యమైనది. ఈ ప్రాజెక్టు భారతదేశములో సర్వతో ముఖముగా జరుగుచున్న ప్రగతికి ఒక మచ్చుతునక మాత్రమే. కొద్ది సంవత్సరములలో అద్భుతమైననిర్మాణములు, విజయములు మరెన్నియో నవభారతమున సాధించబడగలవని దృఢముగా విశ్వసించవచ్చును. ——...

గోదావరి వరదలవల్ల నాందేడు జలమయం

బొంబాయి, అక్టోబర్ 13

మరాట్వాడా ప్రాంతంలోని నాందేడ్ పట్టణంలో వల్లపు ప్రాంతాలలోకి గోదావరివరదనీరుప్రవేశించింది. పట్టణ ప్రధానకేంద్రం చౌకు బజారులోకి గూడ వరదనీరు వచ్చింది. దాదాపు వాల్గువేలమంది నేడు సురక్షితప్రాంతాలకు చేర్చబడినారు. ...—

శ్రీ సీతారామాంజనేయ భక్తసమాజ్ కార్యవర్గం

హైద్రాబాద్, అక్టోబర్ 13

శ్రీ సీతారామాంజనేయ భక్తసమాజ్ (రాంకోట్) సర్వసభ్య సమావేశముమున్సిపల్ కార్పొరేటర్ శ్రీ కె.వి పండరినాథ్ అధ్యక్షతన జరిగింది. సమాజ సలహాదారుగా శ్రీ పండరినాథ్ ఎన్నుకోబడ్డారు. సమాజ నూతన కార్యవర్గ సభ్యులిరు అధ్యక్షులు: డా॥ బి. నారాయణరావు: ఉపాధ్యక్షులు: శ్రీ ఎమ్ రాజయ్య. కార్యదర్శి: శ్రీ బి శంకర్, సహాయ కార్యదర్శి శ్రీ ఎ. సుదర్శన్ రావు. నిర్వాహకులు: శ్రీ ఆర్. గోపాల్. శ్రీ జి. శంకర్ కోశాధికారి: శ్రీ జి. బాబురావు. సభ్యులు: శ్రీయుతులు బి వెంకట స్వామి, ఎమ్. ధనరాజ్. పి. సాయన్న. బి. కేశవులు. బి. నారాయణ

సువర్ణముఖి కాల్వవరద నివారణకై అభ్యర్థన

దేవరకొండ, అక్టోబర్ 13

దేవరకొండలో పర్వతరావు చెరువు క్రింద విస్తారమైన ఆయకట్టు కలదు. భీమన్‌పల్లి ప్రాజెక్టు నిర్మాణముకాక పూర్వము పర్వతరావు చెరువు క్రింద ఆవి, తాబి, పంటలు సేద్యమగుచుండెను. భీమనపల్లి ప్రాజెక్టు నిర్మాణం వలన పర్వతరావు చెరువులోనికి నీరు రావడములేదు. భీమనపల్లి ప్రాజెక్టు జలాశయం నిండినతర్వాత పర్వతరావు చెరువులోనికి నీరువస్తుంది ఈ చెరువు క్రిందనున్న రైతులు నీరులేక నష్టపడుచున్నారు.

దేవరకొండకు పడమరదిశన నాయినోని కుంట కలదు. భీమనపల్లి ప్రాజెక్టు నిండిన తర్వాత వృథానీరు ఈకుంటలోనికి వచ్చును. ఈకుంట నిండిన తర్వాత సువర్ణముఖ కాలువద్వారా నీరు ప్రవహించి బెల్లంవారి కుంటలోనికి పోవును. సువర్ణముఖ కాలువ పూరిమధ్యలో నుండి ప్రవహించుటచేత ప్రతిసారి కాలువ కిరుప్రక్కల నున్న ప్రజలు నష్టపడుచున్నారు. ఈనెల ఆరవ తేదీన 7 అంగుళముల వర్షముకురిసి సువర్ణముఖ కాలువలో వరదలు వచ్చుటచేత కాలువకిరు ప్రక్కలనున్న ప్రజల ఇండ్లలోనికి మనిషిలోతు నీరువచ్చినది. ఈపరిస్థితిని కలెక్టరు వచ్చి చూచారు. ఒకవేళ ఈకుంట తెగినయెడల పూర్తిగ్రామమే కొట్టుకుపోగలదు. కావున నాయినోని కుంటనుండి పర్వతరావు చెరువు వరకు ఒక కాలువ నిర్మించాలని గ్రామ మధ్యలోనుండి ప్రవహించే సువర్ణముఖ కాలువనుండి గ్రామం వెనుకప్రక్కగా ప్రవహించేట్లు ఒక నూతన కాలువ నిర్మించాలని ఇక్కడి ప్రజలుకోరుతున్నారు. [ఎ.వి]

.....

భావసమైక్యతా సాధన సంఘం సమావేశం

తాత్కాలిక నివేదికపై చర్చ

న్యూఢిల్లీ, అక్టో 13

భావసమైక్యతా సాధన సంఘము మూడవసారి ఇక్కడ సమావేశమై తాత్కాలిక నివేదికాంశాలను గురించి చర్చజరిపింది. 1961 నవంబరులోజరిగే ఈ సంఘం వచ్చే సమావేశంలో యీ నివేదికకు తుదిమెరుగులు దిద్దుతారు.

నివేదిక తుదిరూపం యారయిన తరువాత వచ్చే విద్యా సంవత్సరము (1962-63) లో దానిని అమలు జరిపేందుకుగాను కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు సమర్పిస్తారు.

డా॥ సంపూర్ణానంద్ అధ్యక్షతన క్రింద సమావేశమయిన ఈ సంఘం పాఠశాలా విద్యారంగంతో ఎక్కువ సంబంధముగల ఇరువురు సభ్యులను చేర్చుకోవాలని నిర్ణయించింది. ఈ సంఘం అధ్యక్షులు వారిని ఎంచుకుంటారు. ఈసంఘం సభ్యులు చిన్నచిన్న బృందాలుగా ఏర్పడి దేశంలో వివిధ ప్రాంతాలలో పర్యటించి అక్కడి కక్కడ సమస్యలను పరిశీలించాలని సాధ్యం సేకరించాలని నిర్ణయించబడినది.

ఈ సమావేశానికి హాజరయిన ఈ సంఘ సభ్యుల పేర్లివి: శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ అశోక్ మెహతా ఎం.పి, శ్రీ ఎం.హెచ్. శామ్యూల్ ఎం.పి, శ్రీ ఎ ఇ.టి. బారో ఎం.పి, ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ఎం.పి, భాయిజోధ్‌సింగ్, ప్రొఫెసర్ టి.ఎస్. అదాని, ప్రొఫెసర్ ఎం.ఎస్. శ్రీనివాస్, శ్రీ ఎ.ఎ.ఎ. ఖయిజే ఈసమావేశానికి హాజరుకాలేకపోయారు.

——

కొబ్బరిపరిశ్రమలో అభివృద్ధికి సూచనలు

కొలంబో, అక్టో 13

పడిపోయే ధరలబారినుంచి కొబ్బరి పరిశ్రమను రక్షించే నిమిత్తం సింహళములోని లోకంట్రీప్రాడక్ట్స్ సంఘం ఎండు కొబ్బరిపైన, కొబ్బరినూనెపైన విధించిన సుంకంలో 50 శాతం తగ్గించాలని ప్రభుత్వానికి సిఫార్సుచేసింది. కొబ్బరి నిలువచేసేందుకు ఎక్కువసౌకర్యాలు కల్పించేందుకుగాను కొబ్బరితో తయారు చేయబడే నూనె రొట్టెల్ని (ఆయిల్ కేక్సు) ఎగుమతిచేసేదానిపై సుంకం తీసివెయ్యాలని ఈ సంఘము సిఫార్సు చేసింది.

(ఏ ఏ ఎన్.ఎస్)

——

సింహళం-ఈజిప్టుల సాంస్కృతిక ఒడంబడిక

కొలంబో, అక్టో 13

సింహళ దేశం-ఈజిప్టు సాంస్కృతిక సంబంధాల విషయంలో ఒక ఒప్పందం చేసుకున్నాయి. యీ ఒప్పందం ప్రకారము విశ్వ ప్రొఫెసర్లని, ప్రవీణుల్ని, డాక్టర్లను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అన్ని ఉద్యోగాలకొరకుశిక్షితులైన అర్హతలుగల వ్యక్తుల్ని పరస్పరం పంపుకుంటారు.

(ఏ.ఏ.ఎన్.ఎస్)

బరౌని నూనె శుద్ధి యంత్రాగారం నిర్మాణం

రష్యా నుంచి సామగ్రి సరఫరా

న్యూఢిల్లీ, అక్టో 13

బీహారులో బరౌని వద్ద నూనెశుద్ధి యంత్రాగారం నిర్మాణానికిగాను రష్యా నుంచి ఇంతవరకు 1376 513 మెట్రిక్ టన్నుల సామగ్రి అందింది. రష్యా నుంచి మొత్తం 88075 టన్నుల సామగ్రి అందవలసి ఉంది. నపాల్కాటియా ప్రాంతం నుంచి అందే ముడి నూనెను శుద్ధిచేయడానికి భారతప్రభుత్వము యీ యంత్రాగారాన్ని నెలకొల్పుతోంది. 1962 సంవత్సరం మధ్యభాగంలో యీ యంత్రాగారం ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ప్రాజెక్టు ప్రథమ దశకు అవసరమైన సామగ్రిని 1961 డిసెంబరులోగాను, ద్వితీయ దశకు అవసరమైన సామగ్రిని 1962 జూలైలోగాను బట్వాడా చేయడానికి రష్యన్ అధికారులు అంగీకరించారు. మూడవ లేదా అంతిమ ఘట్టానికి అవసమైన సామగ్రిని 1963 జూలై నాటికి బట్వాడా చేయడం జరుగుతుంది.

రష్యా సాంకేతికులకు హాస్టలు, గృహవసతి రోడ్ల నిర్మాణం సాగుతోంది. రైల్వే సైడింగుకోసం బీహారు ప్రభుత్వం నుంచి భూమిని సేకరించారు. ఇంతవరకు 59 మంది సాంకేతికులను రష్యాకు శిక్షణనిమిత్తం పంపించారు. రష్యాకు మొత్తం 97 మంది సాంకేతికులను శిక్షణకోసం పంపదలచారు.

.....

భారత సర్వేశాఖ కృషి సమీక్ష

ఐదుగురు సభ్యులతో ప్రత్యేక సంఘం నియామకం

న్యూఢిల్లీ, అక్టో 13

సర్వే ఆఫ్ ఇండియా, దేశపటాల తయారీ సంస్థలు నిర్వహించిన కృషిని మదింపుచేసి అభివృద్ధి చర్యలు సూచించడానికి 5గురు సభ్యులతో కూడిన ఒక సమీక్షా సంఘాన్ని భారత ప్రభుత్వం నెలకొల్పారు. దానికి మేజరు జనరలు జి. ఛీరాయ్ అధ్యక్షుడు.

పైరెండు సంస్థలప్రత్యేకసమస్యలను పరిశీలించి, పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి వీలుగా వాటిని అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి భారత ప్రభుత్వం కొలది కాలముగాఆలోచిస్తున్నది పార్లమెంటు అంచనాల సంఘం 1959 60లో సమర్పించిన నివేదికలో అట్టి సంఘాన్ని నెలకొల్ప వలసినదిగా సూచించింది. ఆసంఘంలో ఈక్రింది వారున్నారు:-

మేజరు జనరలు జి. ఛీరాయ్, సి. బి. డి. ఎస్. ఓ, యం. పి బ్రిటనులో ఆర్డినెన్సు సర్వేశాఖ మాజీడైరెక్టరు జనరలు (అధ్యక్షులు). లెఫ్టినెంటు జనరలు హెచ్. వియమ్స్, డైరెక్టరు జనరలు, భవన నిర్మాణ పరిశోధనా సంస్థ, రూర్కీ. శ్రీ వి. డి. రావు, ఐ.సి.ఎస్. రిటైర్డు. శ్రీ డి ఎల్టరు హుస్సేన్, సలహాదారు కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంస్థ శ్రీ మల్‌హోత్రల డిప్యూటీ కార్యదర్శి కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ, (కార్యదర్శి)

ఈ సమీక్షా సంఘం 6 నెలలలో ప్రభుత్వానికి తమ సిఫార్సులను అందజేయనున్నది.

...—

రైళ్ళనాపిన 50 మంది ప్రదర్శకుల అరెస్టు

కలకత్తా, అక్టో 13

రైలు బండ్లు ఆలస్యంగా నడుస్తున్నందుకు ఆక్షేపణగా నిన్న ప్రదర్శనలు జరిపి ఆరు గంటల సేపు రాంచి ఎక్స్‌ప్రెస్‌ను స్థానిక ప్రజలు ప్రయాణికులు ఆపినందున పోలీసులు జోక్యం కల్గించుకొని దాదాపు 50 మందిని అరెస్టుచేశారు.

.....

మీరట్ నుండి సైన్యం ఉప సంహరణ

మీరట్, అక్టో 13

మీరట్‌లో కల్లోల స్థితిని అదుపులో పెట్టుటకు పిలిపించబడిన సైన్యం నిన్న ఉప సంహరింపబడినది. ఇప్పుడు పోలీసులు మాత్రమే విధులలో కాపలా కాస్తున్నారు. నేడు ఎట్టిఅవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

——

సిరియాకు ఫ్రెంచి పరిగణన

ప్యారిస్, అక్టో 13

నూతన సిరియా ప్రభుత్వాన్ని గుర్తించడానికి ఫ్రెంచిప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటింపబడింది.

కూచిపూడి నాట్యాచార్య శ్రీ భాగవతుల రామకోటయ్య శిష్యురాలు కుమారి కిరణ్ పరీక్ష్ యిటీవల గురుపూజ జరిపినప్పుడుకావించిన ప్రదర్శన సందర్భంగా తీసినచిత్రం.

విద్యార్థుల రాజకీయ ఆందోళనలు

ఈనాడు అవసరంలేదని

శ్రీ పి. ఎల్. ఎన్. శర్మ

గద్వాల, అక్టోబరు 13

ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల శాఖ రీడరు శ్రీ పి. యల్. యన్. శర్మ గద్వాల ఆర్ట్స్, సైన్స్ కళాశాలవిద్యార్థి సంఘ ప్రారంభోత్సవమును యీ నెల 7 వ తేదీన జరిపినారు.

వందేమాతరం గీతముతో సభా కార్యక్రమము ప్రారంభమైనది. అధ్యక్షులు శ్రీ ఐ. సూర్యనారాయణస్వాగతమిచ్చారు. శ్రీ శర్మ తమఉపన్యాసములో విద్యార్థులకు హితవు చెప్పుతూ వారుతమ సంఘముద్వారా విజ్ఞానమును వ్యక్తిత్వమును అభివృద్ధి తెచ్చుకొనవలెనన్నారు. అమెరికా ఇంగ్లండు మొదలగు దేశములలోని విద్యార్థి సంఘముల కృషిని ఆదర్శముగా గ్రహింపవలెనన్నారు. ఒకప్పుడు విద్యార్థులు రాజకీయకక్ష్యలలోచేరి ఆందోళన చేయుట అవసరమే అయినప్పటికీ అస్థితిఇప్పుడులేదు కనుక విద్యార్థులు రాజకీయపార్టీల పొంతపోకుండా తమ భవితవ్యత దృష్టిలోనుంచుకొని కృషిచేయవలెనని ఆయనతోరారు. తమ అభివృద్ధికి కావలసిన సౌకర్యములనుకోరవచ్చునుగాని వీటికి మాటికి అలజడులను లేవదీయుట తమకు దేశమునకు కూడ క్షేమము కాదని ఆయననొక్కి వక్కాణించారు.

సభానంతరము రవీంద్రుని జీవిత ఘట్టములకు సంబంధించిన చలనచిత్ర ప్రదర్శనంజరిగింది.

——

సిటింగ్‌ఫీజు పొదుపు నిధికి వినియోగం

మంథెన సమావేశంలో సమితి సభ్యుని ప్రకటన

మంథెన, అక్టో 13

పొదుపు ఉద్యమాన్ని విస్తృతపరచు ఉద్దేశ్యంతో మంథెన సమితి కార్యాలయ ఆవరణములో శ్రీ రాజేశ్వరరావు వకీలు అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. పలువురు పురప్రముఖులు, స్థానికాధికారులుమరియు మహిళలు పాల్గొనిన ఈ సమావేశంలో శ్రీయుతులు శరభయ్య తహసీల్దారు, జి. శ్రీరాములు, రాజేశ్వరరావు గణపతి రావు ప్రసంగించారు.

శ్రీ గణపతిరావు సమితి కార్యాలయం నుండి తమకివ్వబడే "సిటింగ్ ఫీస్" మొత్తాలను పొదుపు సర్టిఫికెట్ల కొరకే వినియోగించగలనని ప్రకటించారు. ఈ సందర్భాన రు. 400 విలువగల సర్టిఫికెట్లు అమ్మబడినవి. శ్రీ శరభయ్యవందన సమర్పణతో సమావేశం ముగిసింది.

గ్రామ సహాయక శిక్షణ శిబిరం

పంచాయతీ సమితి, మంథెన ఆధ్వర్యంలో ధర్మారంగ్రామమునపర్యాటు చేయబడినశిక్షణశిబిరానికి శ్రీ అంబీరు సర్వయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భాన జరిగిన సమావేశంలో ఎన్. నారాయణరావు, బి.డి.ఓ. గ్రామ సహాయకుల విధులను గూర్చియు శ్రీ రఘునాథ కాచేగారు వికేంద్రీకరణ ఆవశ్యకతను గూర్చి మాట్లాడాయి. శ్రీయుతులు రాంచంద్రారెడ్డి, ధర్మారావు, రామానుజస్వామి, రఫీబు, ఖాదరీ గారలుకూడా ప్రసంగించారు.

శ్రీ రామచంద్రరావు, వి. ఎల్. డబ్ల్యూగారి కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది. (స్వ.వి.)

.....

పడవమునిగి 12మంది మృతి

ధనబాద్, అక్టో 13

గత మంగళవారంరాత్రి ఒలియాపూర్ జాణానుండి సరసకుండనల అనుగ్రామానికి దామోదర నదిలో ప్రయాణంచేస్తున్న ఒకపడవ తుఫానుగాలికి తలక్రిందయిన ప్రమాదంలో 12 మంది చనిపోయారు. ఆ పడవలో మొత్తం 35మంది ప్రయాణం చేస్తుండినారట.

హార్బరుగా వాడ్రేవు అభివృద్ధి

రాష్ట్రప్రభుత్వం కేంద్ర సహాయంతో ప్రయత్నించ దలుస్తున్నదట

హైద్రాబాదు, అక్టో 13

గుంటూరు జిల్లా చీరాల సమీపానగల వాడ్రేవును ఒక హార్బర్ క్రింద అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోగల విస్తారమయిన సముద్రతీర ప్రాంతంలో అనేక ప్రదేశాలు నౌకాస్థావరాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయి ప్రజలకు నౌకావ్యాపారంలోప్రోత్సాహము ఇవ్వాలని కూడా రాష్ట్ర ప్రభుత్వము తలపోస్తున్నది.

వాడ్రేవు ఒక చిన్న రేవు ప్రాంతం. ఇక్కడ ఓడలపై సరుకులుఎక్కించడం దించడం జరపవచ్చునని 1959 లో ప్రకటింపబడింది చీరాలలోనివాడ్రేవు రేవు అభివృద్ధి సంఘం ఒక వారధిని నిర్మించాలని సూచించింది. ఈ మధ్య వాడ్రేవు ప్రాంతం సర్వే జరిగింది. అక్కడ నౌకల్నిఆపి సరుకులు ఎక్కించడం దించడం జరుపడానికి ఏమీఆటంకాలు లేవని దానిద్వారా తెలిసింది. దీనిపై వాడ్రేవు సమీపాన సముద్రపు అలలు ఎంత ఎత్తున లేస్తుంటాయో, ప్రవాహపుతీరు, నీరు విస్తరించగల ప్రదేశం ఎంతో తెలుపాలని కేంద్రం కోరింది. ఈ వివరాలు పరిశీలించిన పిమ్మట వాడ్రేవును హార్బరుగా తయారుచేయడానికి అవసరమయ్యే వారధినిర్మించడంపై నిర్ణయంగైకొనబడవచ్చుననితెలుస్తున్నది. వాడ్రేవులో హార్బరు ఏర్పరిస్తే గుంటూరు, రాయలసీమ జిల్లాలలో వాణిజ్యానికి మంచి ప్రోత్సాహము కలుగగలదని తెలుస్తున్నది.

రాష్ట్రంనుండి ఇనుము ఎగుమతి

ప్రస్తుతం రాష్ట్రంనుండి ముఖ్యంగా జపాన్, జెకోస్లొవేకియాలకు ప్రయివేటు సంస్థల ద్వారా ఎగుమతి అవుతున్న ఇనుపఖనిజం బహుళా జనవరి నుండి స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ ద్వారా ఎగుమతి కాగలదని అందుకు సంబంధించినఒప్పందం రాష్ట్రమైనింగు కార్పొరేషన్‌తో కుదిరిందని నేడొక ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ఇకపై ఇనుప గనుల త్రవ్వకం ప్రయివేటు సంస్థల కప్పగించరని రాష్ట్రమైనింగు కార్పొరేషన్ ఆ పని నిర్వహిస్తుందని కూడా ఆయన అన్నారు. కార్పొరేషన్ అధీనంలో ఈ ఎగుమతి సాగితే లక్ష, 2 లక్షల టన్నుల ఖనిజం ఎగుమతికి అవకాశం ఉంటుందని భావించబడుతున్నది.

ఈ ఖనిజం కాకినాడ, మచిలీపట్నం రేవులద్వారా ఎగుమతి చేయబడగలదట.

ఆముదం, వేరుసెనగ నూనె ఎగుమతులు

విదేశాలకు ఆముదం, వేరుసెనగ నూనెలను ఎగుమతి చేయడం ద్వారా విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించేందుకుకూడా రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు నేడు ప్రభుత్వప్రతినిధి అన్నారు. పంచదార ఎగుమతుల సందర్భంగా వచ్చేనష్టాన్ని ప్రభుత్వం భరిస్తున్న తీరుగానే వీటి ఎగుమతిపట్ల కూడా కొంత ప్రభుత్వ సహాయంఉండాలని ఆప్రతినిధి పేర్కొన్నారు. (ఎ.ఎన్.ఎస్)

పూర్వవిస్తరణ బ్లాకులు

స్థాయి పెంపుదల గూర్చి

ఒక వివరణ

హైదరాబాద్, అక్టో 13

1960 అక్టోబర్‌లో స్థాపించిన పూర్వవిస్తరణ బ్లాకులస్థాయిని 1961 అక్టోబరు 2వ తేదీనుండి మొదటిదశ బ్లాకులుగా పెంచడానికి సంబంధించి, ఆమొదటిదశ బ్లాకులకు పంచాయతీ సమితులను స్థాపించడానికిసంబంధించి రాష్ట్ర ప్రణాళికామంత్రి ఇటీవల నెల్లూరుజిల్లా పర్యటన సందర్భంలో చేసిన ప్రకటనను ఒకవార్తా పత్రిక తప్పుగా ప్రకటించినసంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కాబట్టి ప్రభుత్వము ప్రజల సమాచారార్థమై యథార్థ పరిస్థితిని వివరించదలచినది.

1960 అక్టోబరులో యేర్పడి, ఒక సంవత్సరంవరకుపనిచేసినవిస్తరణ బ్లాకులన్నింటినీ1961అక్టోబర్ 2వ తేదీనుంచి మొదటిదశ బ్లాకులుగా పైస్థాయికి పెంచారు. ఈ కార్యక్రమాన్ని వాయిదావేయడం జరగలేదు. 1961 అక్టోబరు 5వతేదీ ఆంధ్రప్రదేశ్ గజెటులో ప్రకటించిన విధంగా 1960వ సంవత్సరంలో ఏర్పడిన 21 బ్లాకులలో 17 బ్లాకులను, 1961 నవంబరు 1వతేదీనుండి పంచాయతీ సమితులుగా మార్చేటందుకు ప్రభుత్వం నిర్ణయించింది. నెల్లూరుజిల్లాలోని చినకాశిక, కనిగిరి, తెలంగాణాలోని సుద్దిమళ్ళ మన్నూరు- యీవాలుగు బ్లాకులను విడిచిపెట్టారు. చినకాశిక, కనిగిరి బ్లాకుల పునర్విభజన కావలి బ్లాకు పునర్విభజనతో ముడిపడివుంది, యీబ్లాకు పునర్విభజనసమస్య వివాదగ్రస్తమై కోర్టులో ఉన్నకారణంగా యీరెండు బ్లాకులను పునర్విభజించే కార్యక్రమం నిలిచిపోయినందున వీటికి పంచాయతీసమితులను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ప్రస్తుతానికి వాయిదావేయవలసి వచ్చింది. సుద్దిమళ్ళ, మన్నూరు బ్లాకులలో ఎక్కువమంది ప్రజలు కొండజాతులవారు, అంతేగాక యీప్రాంతాలలో పంచాయతీలు ఇటీవలేయేర్పడ్డాయి- ఈకారణాలవల్ల పైరెండు బ్లాకులకు పంచాయితీ సమితులు స్థాపించే ప్రతిపాదనలను వాయిదా వేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ——...

బాదులాపూర్ గ్రామం జలమయం

బాదులాపూర్, అక్టోబర్ 13

తాండూర్ తాలూకాలోని బాదులాపూర్ గ్రామము 8 వ తేదీన కురిసిన కుంభవృష్టికి జలమయమైపోయినది. గ్రామములోగల కరణం వాని కతువద్వారా కాశింపురం చీరప్ప చెరువు కలిపేందుకు 5, 6 సంవత్సరముల క్రిందట బాదులాపూర్ చెర్వు అలుగునుండి కొంతవరకు కాలువత్రవ్వి వదిలివేయడం జరిగింది. ఆనకట్టకట్టే ప్రమేయం తరువాత రాలేదు. సగము త్రవ్విన కాలువ మధ్యన గండిపడి నీరు బాదులాపూర్ గ్రామములో ప్రవేశించింది. ఇప్పటికైనా ప్రభుత్వము వారు వేగిరము విచారణజరిపి ఆనకట్ట పూర్తికాలువ పూ

'చిత్తరంజన్' నుండి "లోకమాన్య": ప్రత్యేకానుబంధం



విక్టోరియా టెర్మినస్ యార్డులో ప్రవేశిస్తున్న కొత్త ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ స్టాక్ దృశ్యం.

సెంట్రల్ రైల్వేలో ఎలక్ట్రిక్ లోకోమోషన్

భారతదేశ రైల్వే చరిత్రలో 1961 అక్టోబర్ 14 ఒక ముఖ్య దినసంగా పరణమించగలదు. నేడు చిత్తరంజన్ లోకోమోటివ్ కర్మాగారంలో తయారుచేసిన ఎలక్ట్రిక్ లోకోమోటివ్ లోకమాన్య ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆవిష్కరణ జరుపుతున్నారు. సెంట్రల్ రైల్వేకు అక్టోబర్ 14 ముఖ్యాతిముఖ్యమైనదినము. ఈ రైల్వే యెన్నో విషయాల్లో ముందంజ వేయుచున్నది. భారతదేశంలో మొట్టమొదట రైలు 1853 ఏప్రిల్ 16 న విక్టోరియాటర్మినస్ నుండి థానాకు నడుపబడింది. 1925 ఫిబ్రవరి మాసంలో యీ రైల్వే మొదటిసారిగా బొంబాయి సబర్బన్ సెక్షన్‌లో ఎలక్ట్రిక్ రైళ్ళను ప్రవేశపెట్టింది. నేడు ఎలక్ట్రిక్ లోకోమోటివ్ నిర్మాణ గౌరవము కూడా యిదే రైల్వేకు దక్కుచున్నది.

సెంట్రల్ రైల్వేలో విద్యుదీకరణ

సెంట్రల్ రైల్వే మొదట జి. ఐ. పి. అనుపేరున ప్రచారంలో వుండేది. అప్పటి జి ఐ. పి. రైల్వే 1919 లో బొంబాయి సబర్బన్‌లో విద్యుదీకరణకు తలపెట్టింది. బొంబాయి- ఇగాత్‌పూరి, బొంబాయి- పూనాలమధ్యఇట్టి రైల్వేల నిర్మాణమునకు 1914 లో నివేదిక తయారుచేయబడింది. ప్రథమ ప్రపంచ సంగ్రామము యీ పథకానికి కొంత ఆటంకాయం కలిగించింది. చివరకు 1932 లో రెండు సబర్బన్ రైల్వేలను విద్యుదీకరణ మొనర్చుటకు మంజూరి లభించింది మరుసటి సంవత్సరం మిగతా సబర్బన్ రైల్వేలను కూడవిద్యుదీకరణ మొనర్చుటకు అనుమతి లభించింది. బొంబాయి- ఇగాత్‌పూరి, బొంబాయి, పూనాల మధ్య ఎలక్ట్రిక్ రైల్వేలను ప్రవేశపెట్టుటపై 1924 లో మరొక నివేదిక కూడా తయారు చేయబడింది. 1925 ఫిబ్రవరి 3 న జి. ఐ. పి. రైల్వే సబర్బన్ సెక్షన్‌లో మొట్టమొదట విద్యుత్తు రైల్వే ప్రవేశ పెట్టబడింది. 1929-30 లో బొంబాయి- ఇగాత్‌పూరి మరియుబొంబాయి పూనాలమధ్యఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లు ప్రవేశపెట్టబడింది.

> శ్రీ డి.ఆర్. ఖన్నా
> సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్

విద్యుదీకరణోద్దేశం

మొదటి ప్రపంచ సంగ్రామానంతరం పెరుగుచున్న బొంబాయి జనాభాను దాని పరిసర ప్రాంతాల్లో నివసింప జేయాలని కొందరు ప్రముఖులు నిర్ణయించారు. అందుకై మొదటి చర్య "రే" రోడ్డునుండి విక్టోరియా టెర్మినస్‌కు రాక పోకల సౌకర్యమేర్పాటు చేయాలని తలపెట్టారు. విక్టోరియా టెర్మినస్‌కు ఉత్తరాన ఒకటిన్నర మైళ్ళ మేరలో రాతి కమానులను నిర్మించి ఉక్కు వయాడక్టులను యేర్పాటుచేసి లైను కొత్త భాగాన్ని మొదట వున్న లైను పైనుండి తీసుకపోయిననే సాధ్యము. లైను వంకర గ్రేడు యంటునుండి దిగి మెయిను లైనుతో కలువాల్సి వుండింది. అట్టిది ఆవిరి యంత్రాలతో సాధ్యం కాదని భావించి విద్యుదీకరణకుద్దేశించినైనది విద్యుదీకరణ ప్రారంభమైన స్వల్ప కాలంలోనే దాని లాభాలు ప్రస్ఫుటమయ్యాయి. ఆవిరి యంత్రాలకన్నా యిది మిక్కిలి వేగంగాను, పొగ లేకుండా తక్కువ శబ్దాన్ని కలిగి యుండినవి. మెల్లమెల్లగా విద్యుదీకరణ సబర్బన్ యితర ప్రాంతాలకు కూడవిస్తరించబడింది.

బొంబాయి రైల్వే సబర్బన్ సర్వీసులు గత రెండు దశాబ్దాల్లో నగరాభివృద్ధి కెంతో దోహదం చేశాయి 1924-25 లో విద్యుదీకరణ యొనర్చబడిన సబర్బన్ రైళ్ళలో 250 లక్షల మంది ప్రయాణించారు. 1938-39 లో యీసంఖ్య 830 లక్షలకు పెరిగింది క్రమక్రమంగా యీసంఖ్య హెచ్చుతూ 1951-52 లో 1470 లక్షలు, 56-57 లో 1740 లక్షలు అయింది. ఇపుడు సబర్బన్ విద్యుత్తు రైళ్ళలో ప్రయాణించువారి సరాసరి సంఖ్య 2210 లక్షలుంది. అంటే యుద్ధాత్పూర్వ సంఖ్య కిది దాదాపుఆరురెట్లు 1938-39 లో ఎలక్ట్రిఫైడ్ సబర్బన్ సెక్షన్‌పై 190 రైళ్ళు మాత్రమే నడుపబడేవి. ఇపుడు ప్రతి 24 గంటలకు 676 రైళ్ళు నడుపబడుచున్నవి. గత ఒక దశాబ్దాలో సబర్బన్ ప్రయాణీకులు పెరిగిన కొలది రైళ్ళ సంఖ్యను పెంచుటే కాక ప్రయాణీకులకు మెక్కు సౌకర్యాలొనగూర్చబడినవి.

ఇగాత్పూరి, పూనా మెయిన్ లైన్ల విద్యుదీకరణ

భారతదేశంలో మెయిన్ లైన్లను మొదట విద్యుదీకరణ మొనర్చినది సెంట్రల్ రైల్వే. ఇగాత్పూరి మరియు పూనావరకు యీవిధమైన లైన్లు 1929 లో పూర్తి చేయబడినవి. బొంబాయి- పూనా మధ్య విద్యుదీకరణ మునకు పూర్వము ఆరుగంటలు పట్టేది. కాని యిపుడు 3 గంటల్లోనే ప్రయాణం సాగించుటకు వీలైంది. ఎలక్ట్రిక్ యింజన్లలో ఒక ప్రత్యేక విధమైన బ్రేకింగు పద్ధతి వుంది- దానినే రిజనరేటివ్ బ్రేకింగ్ అంటారు. దీనివల్ల కొన్నిలాభాలున్నవి ఈబ్రేకు విధానం వల్ల పొదుపే కాకుండా భద్రత కూడ వుంది.

బొంబాయిలోని వివిధ పరిశ్రమలు రేవు తదితర విషయాలవల్ల ఎలక్ట్రిక్ రైళ్ళపై భారమధికమైంది. అందుకు సెంట్రల్ రైల్వేబొంబాయిడివిజన్ తగు యేర్పాట్లు చేయాల్సి వచ్చింది. 1952 లో 7 మరియు 1959 లో 7 ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లు తెప్పించబడినవి. అంతేగాకుండాచిత్తరంజన్ లో వాటిఉత్పత్తికై చర్యలుతీసుకోబడినవి. కొన్ని విద్యుత్తుపరికరాలు తాత్కాలికంగా విదేశాలనుండి దిగుమతి చేయబడుచున్నా భారీ విద్యుత్పరికరాలు మనదేశంలో ఉత్పత్తిజరిగినచో అట్టి అవసరము తీరిపోతుంది. చిత్తరంజన్‌లో మొదటి పర్యాయం 10, రెండవ పర్యాయం 11 లోకోమోటివ్‌ల తయారీఆర్డర్ యివ్వబడింది. మొదట ఉత్పత్తి చేయబడిన చిత్తరంజన్ ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను నేడుప్రవేశపెట్టు గౌరవము సెంట్రల్ రైల్వేకు దక్కుచుండుట ముదావహం. మొదటి లోకోమోటివ్‌కు "లోకమాన్య" అను పేరియబడింది.

తృతీయప్రణాళికాకాలంలో 128కోట్ల వ్యయంతో 191 మైళ్ళ రైల్వేను విద్యుదీకరణమొనర్చుట కుద్దేశింపబడింది నేడు చిత్తరంజన్‌లో జరుగుచున్న "లోకమాన్య" ఆవిష్కరణోత్సవం భారతదేశ రైల్వే చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖింపబడు ననుటలో సందేహంలేదు.

చరిత్రకెక్కినచిత్తరంజన్ కర్మాగారం

శ్రీ జి. పి. షహానీ
(చిత్తరంజన్ రైలింజను కర్మాగారం, మాజీ జనరల్ మేనేజరు)

ఈవేళ చిత్తరంజన్ కర్మాగారం నుండి విడుదలకావడానికి సిద్ధంగాఉన్న మొట్టమొదటి విద్యుత్ రైలు ఇంజను 3300హార్సు పవరు కల్గిన 1500 వోల్టులు డి. సి. రైలింజను. ఈ ఇంజను లోని యంత్ర భాగాలలో చాలవరకు చిత్తరంజన్ కర్మాగారంలోనే తయారు అయాయి. దీనికి కావలసిన విద్యుత్ సామగ్రిలు యునైటెడ్ కింగ్‌డంనుండి దిగుమతి చేసుకున్నారు. వీటిలో 3900 రకాల భాగాలు సుమారుగా 84,000 వరకు ఉన్నాయి. విద్యుత్ సాధనాలు విదేశాల నుండి రావడంలో అనేక విధాలుగా ఆలస్యమైనప్పటికీ, అనేక ఆటంకాలు వచ్చినప్పటికీ కూడా చిత్తరంజన్ కర్మాగారంలో భారతీయ కార్మికులు మొట్టమొదటి విద్యుత్ రైలింజను 12 నెలలలోనే తయారుచేశారు.

"లోకమాన్య" అని పేరు పెట్టబడిన ఈ రైలు ఇంజనుకు నేడు భారత ప్రధాని ఆవిష్కరణోత్సవం జరుపుతున్నారు. దీన్ని సెంట్రల్ రైల్వేకు కేటాయిస్తారు.

సెంట్రల్ రైల్వే మండలంలోని దుర్గమమైన పడమటి కనుమల ప్రాంతాలలో యీ విద్యుత్ రైలింజనును ఒక వంక ప్రయాణీకుల బండ్లను, మరొక వంక గూడ్సు బండ్లను కూడా లాగడానికి ఉపయోగించవచ్చును ఈ ఇంజన బరువు 128టన్నులు. ఇంజనును సురక్షితంగా నడపగలందులకై దాని లో అనేక సాధనాలు అమర్చబడి వున్నాయి.

విద్యుత్ రైలు ఇంజను నిర్మాణం మూలముగా చిత్తరంజన్ కర్మాగారపు ప్రతిష్ఠ మరికొంత పెరిగింది. మరొక వంక ఇప్పటికే తృప్తికరంగా పని చేస్తున్న ఆవిరి ఇంజన్ల సామర్థ్యాన్ని క్రమంగా ఇంకా పెంపొందిస్తూ యీ కర్మాగారం అభివృద్ధి సాధిస్తున్నది. ఇంజన్‌ల ఉత్పత్తి జరిగిన మొదటి సంవత్సరంలో ఒక్కొక్క ఆవిరి రైలింజను తయారీకి రు 7 లక్షలకు పైచిలుకు ఖర్చు అయింది. ఇప్పుడీ ఖర్చు రు. 4 08 లక్షలకు తగ్గింది. పూర్వం మొదటి సంవత్సరంలో ఒక్కొక్క ఆవిరి ఇంజను ఉత్పత్తికి 4,51,000 మనిషి గంటలు అవసరమైతే ఇప్పుడు 54,000 మాత్రమే సరిపోతున్నాయి.

1954-55 వ సంవత్సరంలో పని వారికి ప్రోత్సాహం కలిగించేందుకై బోనసుఇచ్చే పథకం ఒకటి ప్రారంభించారు. దాన్ని ఇప్పుడు అన్ని ఉత్పత్తి పావులకు, కొన్ని సర్వీసు పావులకు విస్తరింప చేశారు. ఈ పథకం మూలముగా ఉత్పత్తి పెరగడమే కాకుండా పనివారి జీతం డబ్బులు కూడా పెరిగాయి.

భారత రైల్వేలు సుమారు 108 సంవత్సరాల క్రితమే ప్రారంభమైనప్పటికీ స్వాతంత్ర్యం వచ్చేవరకు రైల్వేల కార్యకలాపాలు ప్రధానముగా నిర్వహణ, సంరక్షణకు పరిమితమైనాయి. స్టోర్సు పరికరాల అవసరాల తీర్చుకునేందుకై రైల్వేలు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడ్డాయి.

స్వాతంత్ర్య సముపార్జనానంతరం అనగా 1947తర్వాత మాత్రమే రైల్వే శాఖవారు తమకు కావలసిన రైలు ఇంజన్‌లు, స్టోర్సు, పరికరాలు మొదలైన వాటి నేకరణ విషయంలో స్వయం పోషకత్వం సాధించడానికి పూనుకున్నారు. అప్పటినుంచి ముఖ్యముగా రెండవ ప్రణాళికా కాలములోను రైల్వే శాఖవారు దేశంలో అనేక విధాలుగా ఉత్పత్తి శక్తిని పెంపొందించి చెప్పుకోదగిన మేరకు దిగుమతులను తగ్గించుకోగలిగారు. 1948 లో భారత రైల్వే శాఖ వారు పశ్చిమ బెంగాలులో చిత్తరంజన్ వద్ద ఆవిరి రైలు ఇంజన్‌లు తయారు చేయడానికి ఒక ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించడం ప్రారంభించారు మొట్టమొదటి ఆవిరి రైలు ఇంజను కర్మాగారంనుండి 19.0 నవంబరులో బయటకువచ్చింది. ఇంతవరకు ఉత్పత్తి కార్యక్రమము బ్రాడ్ గేజి రైలు ఇంజన్‌లు ఎక్కువగా గూడ్సు బండ్లకు తగిలించే రకం ఇంజన్‌లు తయారీకి పరిమితమైంది. 1961 ఆగస్టు మాసాంతంవరకు యీ కర్మాగారంలో సుమారు 1249 బ్రాడ్ గేజి రైలు ఇంజన్‌లు తయారైనాయి. వీటిలో 1239 ఇంజన్‌లు గూడ్సు బండ్లకు తగిలించే రకం. మిగతా పది బ్రాంచి రైలు మార్గాలలో ఇటు గూడ్సు బళ్ళను, అటు ప్రయాణీకుల బండ్లను నడపడానికి ఉపయోగించే రకం ఇంజన్‌లు. ఈ కొత్త గూడ్సు ఇంజన్‌లు దేశం అంతటా బ్రాడ్ గేజ్ ట్రంకు రూట్లలో చాలా బరువైన గూడ్సు బండ్లను లాగడానికి ఉపయోగిస్తున్నారు. వీటి సహాయంతో క్రొత్త పరిశ్రమలవల్లా విస్తరించబడిన పరిశ్రమల మూలముగాను నానాటికీ పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చగలుగుతున్నారు.

విద్యుత్ రైలు ఇంజన్లు

ఒక వంక రవాణా పెరుగుదల వల్లను మరొక వంక రైళ్ళ రాకపోకలునిర్వహణ క్రమబద్ధంగా సకాలములో జరగవలసి ఉండడంవల్లనూ రద్దీ ఎక్కువగాఉండే కొన్ని రూట్లలో ఇంతకుముందే డీసెల్ ఇంజన్‌లు, ఎలక్ట్రిక్ రైలు ఇంజన్‌లు ప్రవేశ పెట్టవలసి వచ్చింది. భారత దేశంలో కూడా క్రమేణా అన్ని చోట్ల ఆవిరి ఇంజన్‌ల స్థానే విద్యుత్ ఇంజన్‌లు ప్రవేశ పెట్టడం అనివార్యం.

మొదటి ప్రణాళిక అంతం నాటికి అటు బొంబాయి సమీపంలోనూ, ఇటు మద్రాసులోను కలిపి సుమారు 250 రూటు మైళ్ళలో మాత్రమే 1500 వోల్టుల డి. సి. విద్యుత్ ఇంజన్లు నడుస్తూ ఉండేవి. ద్వితీయ ప్రణాళిక ప్రారంభంలో కలకత్తా, ప్రాంతంలో విద్యుత్ రైలుఇంజన్‌లుమొట్టమొదటి సారిగా హౌరా-బుర్దాన్, హౌరా పుల్లి - తారకేశ్వర్ విభాగాలలో 3000 వోల్టుల డి.సి.తోనడిపే రైలింజనులు ప్రవేశపెట్టారు.

రెండవ ప్రణాళిక కాలములో బొగ్గు,ఉక్కు ఉత్పత్తి వుండేప్రాంతాలలోని తూర్పు, ఆగ్నేయ రైల్వేలలో ఎ. సి. విద్యుత్ రైలు ఇంజన్‌లు ప్రవేశ పెట్టడానికి బాగా కృషి జరిగింది. ఇప్పటికే సుమారు 6.0 రూటు మైళ్ళలో విద్యుత్ ఇంజన్‌లు నడుస్తున్నాయి. మూడవ ప్రణాళికా కాలములో మరో 1100 రూటు మైళ్ళలో విద్యుత్ రైలు ఇంజన్‌లు ప్రవేశపెట్టడానికి తలపెట్టబడింది.

అందువల్ల మునుముందుగా రైల్వే బోర్డు చిత్తరంజన్ కర్మాగారంలో కొన్ని డి.సి. రైలు ఇంజన్‌లుతయారు చెయ్యాలని ఉద్దేశించింది. చిత్తరంజన్ రైలు ఇంజన్ రైలు ఇంజన్‌ల కర్మాగారంలో ప్రస్తుతం నెలకు 14 బ్రాడ్ గేజి గూడ్సు ఆవిరి ఇంజన్‌లు తయారవుతున్నాయి. అదే రేటున ఆ ఉత్పత్తి కొనసాగిస్తూ దాంతోపాటు నెలకు ఆరు విద్యుత్ ఇంజన్లు తయారు చేయడానికి వీలుగా కర్మాగారపు ఉత్పత్తి శక్తిని పెంచడానికి నిశ్చయించారు.

విద్యుత్ రైలు ఇంజన్‌ల యంత్రభాగాలనీ చిత్తరంజన్‌లోనేతయారు చేసినప్పటికీ ప్రాథమిక దశలలో ఇంజనులకు కావలసిన విద్యుత్ సామగ్రిని విదేశాల నుండి దిగుమతి చేస్తారు. అటు తర్వాత భోపాలులోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలో విద్యుత్ సాధనాల ఉత్పత్తిశక్తి పెరగగానే విదేశాల నుండి వీటి దిగుమతి చేయవలసిన అవసరం తగ్గుతుంది.

ఉక్కు ఫౌండ్రీ

విద్యుత్ రైలింజన్‌ల ఉత్పత్తికి సౌకర్యాలు అధికం చేయడంతోపాటు చిత్తరంజన్ కర్మాగారంలో ఘూడవ ప్రణాళిక కాలములో ఒక ఉక్కు ఫౌండ్రీని నెలకొల్పడానికితలపెట్టారు దీనికి రు. 8.76కోట్లు ఖర్చుఅవుతుందని అంచనా. దీనిలో ప్రారంభపు ఉత్పత్తి శక్తి సంవత్సరానికి 7000 టన్నులు. ఈ శక్తిని పెంచడానికి మొత్తం 10,000 టన్నులకు పెంచడానికి వీలు ఉన్నది. 1963 లో యీ ఫౌండ్రీలో ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభిస్తారు

ఆవిరిరైలింజన్‌ల ఉత్పత్తికిలోహపు మలామాకు ఏ విధమైన సంబంధం లేకపోయినప్పటికీ చిత్తరంజన్ కర్మాగారంవద్ద 1959 లో రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టుకు సహాయకరంగా ఉండేందుకుగాను ఒక గాల్వనైజింగ్ ప్లాంటు స్థాపించారు. ఇంతవరకు మొత్తము దాదాపు 10,000 టన్నుల ఉక్కు సామగ్రికి మలామా చేయడంజరిగింది. ఇందు మూలముగా దాదాపుగా 40 లక్షల రు. విలువగల విదేశీమారక ద్రవ్యం ఆదా అయింది. ఇదికాక పెట్టుబడి అంచనాలో సుమారుగా రు. 80 లక్షలు ఆదా అయింది.

కార్మికుల సంక్షేమం

నిబ్బంది సమితి, వర్కు సంఘం, ప్రాంతీయ సంఘం మొదలైన వాటి ద్వారా చిత్తరంజన్ కర్మాగారపు కార్మికులకు పావుల, పట్టణ నిర్వహణతో సంబంధం ఏర్పడింది. ఉత్పత్తి శక్తిని, పని పరిస్థితులను మెరుగుపరచడానికిమార్గాలు, ఉపాయాలు సూచించేందుకు పని వారిని ప్రోత్సహిస్తున్నారు. అంగీకరించబడిన సూచనలకుగాను అయా కార్మికులకు నగదు బహుమానాలు ఇచ్చారు.

ఈ కర్మాగారంలో మొత్తం 8,400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. చిత్తరంజన్ కర్మాగారం ఉద్యోగుల కొరకై దాదాపు ఏడు చదరపు మైళ్ళ విస్తీర్ణంకలఒకచిన్నపట్టణంలో దాదాపు 6200 గృహాలు నిర్మించారు. దీనికి దాపునగల గ్రామాల నుండి కొంత మందిని పనిలోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకటి మొగ పిల్లలకు మరోటి ఆడపిల్లలకు మొత్తం రెండు ఉన్నత పాఠశాలలున్నాయి. ఇవికాక 26 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ పట్టణంలో 70 పడకలుగల ఒక పెద్ద ఆసుపత్రి; నాబుగు ఔషధశాలలు కూడా ఉన్నాయి.

"కాస్మోపాలిటన్ హాస్టల్ యూనియన్"

కాస్మోపాలిటన్ హాస్టల్ యూనియన్‌కు దిగువ విద్యార్థులు ఈసంవత్సరము ఆయాపదవులకు 12 వ తేదీన వార్డెన్ సమక్షములో ఎన్నుకోబడినారు:

గొప్ప బహిరంగ వేలం

న్యూ మరియు సెకండ్‌హ్యాండ్ ఆయిల్ ఇంజనులు, నీళ్ళ పంపులు, ఇంజన్‌టూలీస్, పంపులు, పంపుఫిట్టింగులు, హాండ్ పంపులు. రెండు(2) సెకండ్ హ్యాండ్ ట్రాక్టర్లు (టి డి-6 మరియు ఫోర్డ్‌సన్ హాఫ్ ట్రక్) బుష్‌బ్రేకర్స్, మరనాగళ్ళు. చదును చేసెడి సాధనములు, ఎమ్. వి. నాగళ్ళు. ఎద్దులు లాగే నాగళ్ళు, షేర్ పాయంట్లు, కల్టివేటర్లు, మోవర్స్, ఫర్గ్యూసన్ ఆలు గడ్డ త్రవ్వకపు సాధనము, రాపిడ్ కట్టర్, పల్వరైజర్, సీడ్‌డ్రిల్స్, స్టీల్ చక్రములు, రెండు (2) మోటార్ సైకిళ్ళు, ట్రాక్టర్ యొక్క పాత మరియు క్రొత్త పైర్లు, ట్యూబులు, టైయిలర్ మరియు మోటార్ సైకిళ్ళు. పాత జింక్ షీట్లు మున్నగు వస్తువులు పై బాగా బాగ్ పబ్లిక్ గార్డెన్ ఎదుటగల హోకా కార్యాలయములో 15-10-61, 16-10-61 తేదీలు ఉ॥ 10-30 గం. బహిరంగ వేలములో అమ్మబడును.

పై వస్తువులను హోకా కార్యాలయములో పని రోజులలో ఉదయం 10-30 నుండి సా॥ 5-00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

వస్తువుల వివరముల జాబితాలు, వేలం, నిబంధనలు, షరతులను దిగువ వారినుండి పొందవచ్చును

ఎక్కువ పాటను అంగీకరించుట, నిరాకరించు హక్కులు స్పెషల్ ఆఫీసర్‌కు గలవు. పాట ఎవరిపేర అంగీకరించబడునో అట్టివారు నగదు చెల్లించి వస్తువులను తీసుకొని వెళ్ళవలెను.

(కె. వి. సుబ్బారావు)
స్పెషల్ ఆఫీసర్.

తేది: 4-10-61



यातायात में बिजली का महत्व

श्री. जवाहरलाल नेहरु, १४ अक्टूबर १९६१ को चितरंजन में भारत का बना पहला बिजली से चलनेवाला इंजन का उद्घाटन करेंगे—यह पहला इंजन बम्बई को प्रदान किया जायेगा—और इस प्रकार के अधिक इंजनों से अधिक सवारी और यातायात में सहूलियत होगी।

१९२५ में मध्य रेल्वे (उस समय जी.आई.पी.) ने बम्बई सबर्बन लाइन्स की हार्बर ब्रांच पर और जनवरी १९२८ में पश्चिम रेल्वे (उस समय बी. बी. एण्ड सी. आई.) ने अपनी सबर्बन लाइनों पर बिजली की शक्ति से चलने वाली लोकल गाड़ियाँ चलाईं। आज मध्य और पश्चिम रेल्वे एक साथ १३ लाख उपनगर में रहनेवाले यात्रियों को यात्रा करवाती हैं—यह संख्या द्वितीय महायुद्ध के पहले की संख्या से ६ गुनी ज़्यादा है। द्वितीय महायुद्ध के पहले मध्य रेल्वे १९० गाड़ियाँ और पश्चिम रेल्वे १४६ गाड़ियाँ प्रतिदिन चलाती थीं और आज मध्य रेल्वे की ६७५ लोकल गाड़ियाँ और पश्चिम रेल्वे की ३८५ लोकल गाड़ियाँ चलती हैं।

पिछले जमाने में पश्चिमी घाट पर गाड़ियों को चलाना एक मुश्किल काम था क्यों कि पहले गाड़ियों को पहाड़ पर चढ़ा कर नीचे वापस लाना पड़ता था—इसमें ज़्यादा समय भी बर्बाद होता था लेकिन आज शक्तिशाली बिजली के इन्जनों के कारण पहाड़ों पर गाड़ियाँ सुरक्षित रूप से शीघ्र चलने लगी हैं।

एक ज़माने पहले किले की दीवारों से घिरा हुआ छोटे मोटे मकानों वाला बम्बई, जो आज दुनियाँ का पाँचवा बड़ा शहर है—उसको आधुनिक ढंग से विकसित करने में मध्य और पश्चिम रेल्वे का बहुत बड़ा हाथ है।



घाट से गुज़रती हुई डक्कन क्वीन



सबर्बन गाड़ी चर्चगेट स्टेशन की ओर आती हुई

मध्य और पश्चिम रेल्वे

भारत में बने बिजली से चलनेवाले इन्जनों के प्रयोग में प्रथम

maa. CWR. 868

18 వ సంయుక్త వారం

సంగీతం: పెండ్యాల.

సాగర్ - హైద్రాబాద్.

2.15, 6.00, 9.30 గం॥

—విజయ విడుదల.

9 వ మహత్తర వారం

నవ కేతన్స్

హమ్ దోనో

తా: దేవానంద్, నందా, లలితాపవార్, లీలాచిట్నీస్, జాగిర్ దార్, రవికాంత్.

నిర్మాతలు: దేవానంద్
దర్శకత్వం: అమర్ జీత్
సంగీతం: జయదేవ్

లిబర్టీ- బషీర్ బాగ్.
ప్రకాష్- మంగల్ హాట్.
అజంతా- సికింద్రాబాద్.

ఆటలు: 3.15, 6.15, 9.30 గం॥

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

4 రోజులు మాత్రమే!

శ్రీ ప్రొడక్షన్స్ ఉత్తమ చిత్రం:

శాంతి నివాసం

(తెలుగు) కొత్త ప్రింటు.

నాగేశ్వరరావు, రేలంగి, కాంతారావు, రాజసులోచన, దేవిక.

అలంకార్- సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2.15, 6.00 మరియు 9.30.

రాజశ్రీ విడుదల.

8 వ సంయుక్త వారం!

కృష్ణన్ ఖోషా వారి:

చార్ దివారి

తా: శశికపూర్, నంద, మన్ మోహన్ కృష్ణ, లీలాచిట్నీస్.

జమ్ఖుద్ మహల్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3.30, 6.30, 9.30.

—జనతా చిత్రా విడుదల.

2 వ సంయుక్త వారం!

నేడు 3 ఆటలు:- 3.30, 6.30 9.30 గం.

సిసిల్ బి. డిమిల్స్:

శామ్‌సన్ & డెలిల్హా

(టెక్నికలర్ చిత్రం)

ఎప్పుడూ కని, విన నటువంటి ఒకగొప్ప బలవంతునియొక్క మహత్తరగాథ

ప్లాజా సినిమా- సికింద్రాబాద్.

[Screen] ఫోన్: 78655

టి వోలి - సికింద్రాబాదు. ఫోన్: 74973.

నేడు సా॥ 3-30 నుండి ప్రారంభం

ఎన్నడూ చూడని ఉత్తమ చిత్రం

కలకత్తాలో 18 వారములు నడచిన చిత్రం.

"లావాడిస్" "బెన్‌హర్" "సైన్ ఆఫ్ ది క్రాస్" చిత్రాల స్థాయిలోనిది.

భయోత్పాతము గల్గించు యుద్ధములు, 10,000 గుర్రపు యోధులతో రక్తపుటేరుల చూడండి:

అమెరికన్ ఇంటర్ నేషనల్స్:

సైన్-ఆఫ్-ది-గ్లాడియేటర్

తా: అనితాఎగ్బర్గ్, మెలో, అలాన్సో, జార్జిమార్షల్, జాక్వేసెర్నాన్.

అద్భుత ఆకర్షణ:- హాస్యనట చక్రవర్తులు లారెల్, హార్డీ అధునాతన వినోదము "బ్రాట్స్" (రెండు రీల్స్).

శుక్ర, శని, ఆది మరియు సెలవురోజులలో 3 ఆటలు: 3.30, 6.30, 9.30

ఇతర రోజులలో 2 ఆటలు: 6.30 మరియు 9.30.

నిరాశచెందక వెంటనే మీ సీట్లు బుక్ చేసుకోండి.

ఉన్నత తరగతులకు ఉ॥ 10.00 నుండి 1.00 గం॥ మరియు ఆటల మధ్యన అడ్వాన్సు బుకింగ్ గలదు.

—హాన్స పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by Z. Narotham Reddy M. A. forthe Golkonda Publication Ltd at the Golkonda PrintingPress Hyderabad A. P.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం అక్టో 15

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6.35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము, 7.30 భీమ్‌సేన్ జోషి: తుమ్రీ ఖైరవి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ప్ ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-55 పిల్లలకు పాటలు, 9.0 "బచ్చోంకే లియే", 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12.30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీలకార్యక్రమము, 1-40 విశాల సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం పిల్లలకార్యక్రమము, 3-00 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు), 4-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 భీమ్‌సేన్ జోషి, ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రేడియో నాటకము, 9-45 ఓలేటి వెంకటేశ్వర్లు 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (612 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ఈదర వాగరాజు, 9.30 ప్రసార సమాప్తి.

42.02 మీ (714) కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2.10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఈదర వాగరాజు, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 రాగలక్షణం: నవరస్ కన్నడ ఉదాహరణాత్మక ప్రసంగం వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైద్రాబాదు ఎ వలె, 9-45 పాల్కురికి సోమనాథ యుగము నాటిక. రచన: విశ్వనాథ సత్యనారాయణ 10-45 హైదరాబాద్ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 అపరవాణి 7-30 త్యాగరాజకృతి సమామ్నాయం: చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్న పిల్లల కార్యక్రమము, 9-0 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మదురైమణిఅయ్యర్ 1-00 అలీ అక్బర్ ఖా: సరోద్, 1-30 లలితసంగీతం. వి సరళ. 1-50 తె. వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 హైద్రాబాద్ వలె, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత-శ్రోతలు కోరినపాటలు 8-00 చెంబోలు వెంకటశాస్త్రి: వీణ చిలకలపూడి కుమారస్వామి: మృదంగము. 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: వి. సరళ, 9-30 ఢిల్లీనుండి రేడి. 9-45 పాల్కురికి సోమనాథ యుగము నాటిక, 10-15 సంగీత నాటికా గీతాలు కృష్ణవేణి మడిమే ఖాళ, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సిరిసిల్ల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఉత్సవాలు

సిరిసిల్ల, అక్టో 8

దేవాలయ కమిటీ అధ్యక్షులు శ్రీ జి. రాజేశ్వరరావు (తహసీల్దారు) అధ్వర్యంలో అక్టోబరు 16వ తేదీనుండి 25వ తేది వరకు శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షికోత్సవములనులాల వైభవముగా జరుపుటకు కమిటీవారు కార్యక్రమాన్ని రూపొందించినారు భజనలు, ఆరాధనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి కల్యాణోత్సవము, పొన్నవాహనోత్సవము, ఉత్సాహజనకంగానుండు టకు ఏర్పాట్లు చేయబడినవి.

నగర వార్తలు

జనరల్ సెక్రటరి ఎ. నరహరి, హౌస్ మానిటర్ పి. వి. రామన్ గౌడు, ఫుడ్ మానిటర్ కె. లక్ష్మణ్, లైబ్రరి మానిటర్ టి. జనార్దన్, గేమ్స్ మానిటర్ యాకూబ్ అలీ, అసిస్టెంటు ఫుడ్ మానిటర్స్ గోపయ్య, చెన్నయ్య.

ఆజాద్ వాచనాలయ ఎన్నికలు

ఆజాద్ వాచనాలయ (చావనీ నాదరలీబేగ్ ఆవరణ) సమావేశము నందు ఈదిగువనున్నవారు కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు;

చీఫ్ ప్యాట్రన్ బి సీ లాల్ ప్యాట్రన్స్ బి రాందేవ్, యస్. బాబయ్య. అధ్యక్షుడు డా॥ యస్. శంకర్ దాస్, ఉపాధ్యక్షుడు పి. యోగానంద్, కార్యదర్శి పి. పాండు రంగమ్ సహాయకార్యదర్శి బి రఘు నాథ్ రావు, కోశాధికారి ఆర్. సత్య నారాయణ, లైబ్రేరియన్ విద్యానంద్. సభ్యులు: జనక్ దాస్, రంగాచారి, బాల్ రాజ్, కాళిదాస్ యాదగిరి,

—

యువజనమండలి ప్రారంభోత్సవం

పెంబి, అక్టో 13

ఇటీవల ఖానాపూర్ తాలూకాలోని పెంబి గ్రామంలో యువజన మండలికి ఖానాపూర్ పంచాయతి సమితి బి. డి. ఓ. శ్రీ సత్యనారాయణ ప్రారంభోత్సవము చేసిరి దీనికి స్థానిక గ్రామాధికారులేకాక ఆయా శాఖల ఎక్స్టెన్షన్ ఆఫీసర్లుకూడా హాజరయినారు. యువజన మండలి కార్యవర్గ సభ్యులు వీరు: జి. లక్ష్మిరాజు (అధ్యక్షులు), జి. నర్సింహారావు (కార్యదర్శి), జి. భూమయ్య (కోశాధికారి), బి. లింగం (విద్యాశాఖకార్యదర్శి), ఎ. నర్సాగౌడు (గ్రంథాలయ కార్యదర్శి), ఎ. కాశీనాథ్ (గేమ్సు) ఎన్. నర్సింగయ్య (ఆరోగ్య), మహమ్మద్ ఖాజా (వ్యవసాయ), భూమయ్య (కంపోస్టు), బి. గౌరయ్య (కల్చరల్)

.....

ప్రపంచారోగ్య సంస్థ

జెనీవా, అక్టో 13

ప్రపంచారోగ్యసంస్థ అసిస్టెంటు డైరెక్టర్ జనరల్‌గా రష్యా శాస్త్రజ్ఞుడు డా॥ ఓగన్ వగర్షాకోవిచ్ నియమింపబడ్డాడు.



మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, అక్టోబర్ 13

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	58-00 61.50
గుజ్జులు	62 00 64 00
నెం 19 నెంబర్లు	58 50 62.00
దొడ్డు బియ్యం	56-00 57-50
గర్కలు	54-00 56-00
నానకరాంలు	58 00 62 50
బంగారుతీగెలు	66.00 68-00
గొట్టెబియ్యం	48-00 52-00
24 నెంబర్లు	66-50 68-00
ఎస్. కె. కె. బియ్యం	66-00 67-50
కొత్తసాంబర్లు	69-00 78-00
పాతసాంబర్లు	68-00 77-00
కుసుమ బియ్యం	60.00 61-75
వచ్చజొన్నలు	88-00 90-00
చట్టిజొన్నలు	82-00 85-50
తెల్లజొన్నలు	37-00 40-00
వసువు	117-00 120.00
కందులు పెద్దవి	42-00 45-00
కందులు చిన్నవి	84-0. 96-00
మినుములు	55-00 64 50
సెనగలు	48.00 47-00
పెసలు	85-00 89-50
పులవలు	81-00 82-50
బెల్లం	24 00 87-00
మిరపకాయలు	100.00 165-0
చింతపండు	75-00 105-00
పుల్లిగడ్డ	8 .00 45-00
యెల్లిగడ్డ	86-0 98-00
తెల్ల నువ్వులు	99 00 108-00
ఆముదాలు	62-00 68.00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	41-00 45-00
యిలాతిపల్కు పెద్దది	115-00 118-00
యిలాతికాయపం॥ 18	66-00 75-00
అన్ని గోధుమలు	54.00 60-00
కర్ణాటక గోధుమలు	48-00 51-00
పత్తిగింజలు	26-00 84-00
కందిపప్పు పెద్దది	59 5. 61-50
కందిపప్పు చిన్నది	51-00 58.00
సెనగపప్పు	48 00 55-00
మినుపపప్పు	78-00 75 50
పెసరపప్పు	52-00 54-00
పల్కునూనె 10 కిలో	18-50 18 75
కల్లుపిండి	24-00 24-25
అనుములు	36-0-0 42-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

మంత్రులు హాయిగా కాలం గడుపుతారనుకోడం అపోహ

తాను ముఖ్యమంత్రిపదవి వదలినప్పుడు వెయ్యి రూపాయల అప్పులోఉన్నానని శ్రీ ధేబర్

రాజకోట, అక్టో 13

సౌరాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని వదులుకొని కాంగ్రెసు అధ్యక్షపదవిని స్వీకరించినసమయంలో శ్రీ యు ఎన్. ధేబర్ వెయ్యిరూపాయలవరకు అప్పులలో ఉన్నారట.

మంత్రులు హాయిగా జీవితాన్ని అనుభవిస్తుంటారన్న విమర్శ అపోహలతోకూడినదని పేర్కొంటూ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తలసమావేశమందు శ్రీ ధేబర్ తన విషయం తెలిపారు. ఇటీవల ప్రధాని నెహ్రూగారు తాను చెల్లించవలసిన పన్నులన్నీపోను తనకు మిగిలేది రు. 1600 అని చెప్పారని కూడా ఆయన ప్రస్తావించారు.

ప్రజాసేవకులుగా ప్రజాసేవకులు వ్రజారంగంలో తిరుగుతుండే మంత్రులకు కూడా వారుచేయవలసిన అనేక ఖర్చులు ఉంటాయని మరువరాదని శ్రీ ధేబర్ వెల్లడించారు.

శ్రీ ధేబర్ రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారాధిపత్యం వహిస్తున్నారు.

ఈసమావేశంలో శ్రీ ధేబర్ గడచిన రెండు ప్రణాళికల ప్రగతిని ప్రస్తావించి దేశం 50శాతం అభివృద్ధిచెందిందన్నారు. దీనివలననే దేశానికి కాంగ్రెసు చేసిన సేవ గణింపబడవచ్చునని ఆయన తెలిపారు.

—

రొడీషియా, న్యాసాలాండులకు పొగాకు ఎగుమతి

గుంటూరు సభలో సమస్యల పరిశీలన

(స్వ వి.)

గుంటూరు, అక్టో 13

రొడీషియా, న్యాసాలాండు దేశాల పొగాకుఎగుమతి ప్రోత్సాహక సంఘాధ్యక్షులయిన శ్రీ ఇ. ఆర్. కేంప్‌బెల్ ఇటీవల గుంటూరువచ్చిన సందర్భంలో, వారి గౌరవార్థం భారత వాణిజ్యమండలి కార్యాలయములో ఇండియన్ టుబాకో కాన్సులువారు సభ గావించారు. శ్రీ వై. కె యస్. ప్రకాశరావు సభాధ్యక్షత వహించారు.

రొడీషియా, భారతదేశాల మధ్య, పొగాకు విషయంలోగల సమస్యలను గురించి సభాధ్యక్షులు ముచ్చటించి, వాని పరిష్కారాన్ని సాధించాలని అన్నారు.

శ్రీ పసా ఆంజనేయులు, పొగాకు ఉత్పత్తి దానిఅభివృద్ధి. అమ్మకము-ఇత్యాదివిషయాలనుగూర్చి ప్రసంగించారు.

భారత వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ మద్ది సుదర్శనం, సాంకేతికవిద్యా సౌకర్యాల అభివృద్ధి గూర్చి వివరించారు.

శ్రీ డి. ఎస్. మూర్తి, ఇండియా పొగాకు మేలురకం విత్తనాభివృద్ధిని గురించి మాట్లాడారు

సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ ఆర్. వి. ఎస్. రావు పొగాకు మొదలయిన వాని నాణ్యతను పెంపొందించే సందర్భంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల కృషిని తెలియజేశారు

శ్రీ ఇ. ఆర్. కేంప్‌బెల్, స్టోనెహిల్ ఇచ్చిన ఉచితరీతిని సమాధానమొసంగారు.

ఏదేశానికాదేశం అచ్చటి ప్రత్యేక పరస్థితులదృష్ట్యా తమతమ పరిశ్రమల అభివృద్ధికయి కృషిచేయాలని, ఒకదేశాన్ని ఒకదేశం అనుకరించటం వాంఛనీయంగాదని అన్నారు. అట్టి విధానం మేలుకంటే కీడునే కలిగిస్తుందని, రెండుదేశాలకు ఉపయోగకరమయిన సమష్టి విధానాలను ఒకరి నుండి వేరొకరు తెలిసికొనటం ప్రయోజనకరమని వారన్నారు.

శ్రీ నాళం నరసింహారావు వందన సమర్పణగావిస్తూ, ఉమ్మడి యూరోపియన్ మార్కెటులో బ్రిటను చేరకుండా చూడవలసిన అవశ్యకత గలదని అన్నారు.

సభాప్రారంభానికి ముందు అల్పాహారవిందు జరిగింది.

హరిప్రసాదరాయ వర్ధంతి సభ

స్వర్గీయ ఆంధ్ర నటసింహ శ్రీహరిప్రసాదరావు 25వ వర్ధంతి ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్ వారు శ్రీ లక్ష్మి పిక్చరు ప్యాలెసులో జరిపారు.

శ్రీశివలెంకబసవయ్యశాస్త్రిసభాధ్యక్షత వహించారు శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు కార్యదర్శి స్వాగత వచనాలు పలికారు.

శ్రీ స్వామి శివశంకరులుమాట్లాడుచూ, నాటక కథలనాటి వేషభాషలను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నటీనటులు వేషధారణ కావాలనీ, నటించాలనీ అన్నారు.

శ్రీ నడింపల్లి నరసింహారావు నాటక కళను పునరుద్ధరించవలసినఅవశ్యకతను గూర్చి తెలియజేశారు.

శ్రీ బండారు రామస్వామి నాయుడు (హరిప్రసాదరావుసమకాలికులు) మాట్లాడుచూ, శ్రీ ప్రసాదరావు జీవిత విశేషాలను, నటనాచాతుర్యాన్ని సమయస్ఫూర్తినీ వివరించారు. చిత్రనళీయం, సత్యహరిశ్చంద్రి, సునందినీ పరిణయం ఇత్యాది నాటకాల్లో శ్రీ ప్రసాదరావు చూపిన నటనా సామర్థ్యాన్ని తెలియజేశారు. శ్రీ బండారు మూర్తి శ్రీనివాసాచార్యులు గూడ ప్రసంగించారు.

విజయవంతమైన 4 వ సంయుక్త వారం

హృదయానికి హత్తుకొని ఉర్రూతలూగించే ఉత్తమ చిత్రం

కవితా చిత్రాస్:

వాగ్దానం

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, పద్మనాభం, మరియు గిరిజ

ప్యాలెస్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు:

3.00, 6.30 మరియు 9.30 గం॥

రామా-వరంగల్.

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి

శంకర్ జైకిషన్ కూర్చిన కాల్పనికమైన సంగీతము విని ఆనందించండి.

ఎన్. ఎస్. ఫిల్మ్స్

బాయ్‌ఫ్రెండ్

తా: మధుబాల, పద్మిణీకపూర్, నిమి, శివాణి, మారుతి, ధర్మేంధర్.

సంగీతం:
శంకర్ జైకిషన్
దర్శకత్వం:
నరేష్ సైగల్

ప్రభాత్ హైద్రాబాద్ **కమల్** హైద్రాబాద్

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 2.30, 6.30, 9.30 గం॥

—విజయ రిలీజ్.

(Trupix)

శుద్ధ ఆయుర్వేద కోర్సు

ఆరోగ్యమంత్రివద్దకు రాయబారం

హైద్రాబాద్, అక్టోబరు 13

శాసనసభ్యులు ఆర్. శామయ్య, వి. కూర్మయ్యగారల నాయకత్వంలో ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో శుద్ధ ఆయుర్వేద కోర్సును చదువుతున్న విద్యార్థులు ప్రతినిధి వర్గముగా వెళ్ళి రాష్ట్రఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజును కలిశారు. ఈకళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలగా చేయాలని కోరారు. ఈ కళాశాలలో వందమంది విద్యార్థులున్నారు.

—

కేంద్ర కార్మిక ఉపమంత్రి

హైద్రాబాద్, అక్టోబరు 13

కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలి 14 వ తేదీన బెంగ్లూర్ నుండి ఇక్కడికి వస్తారు. 16 వ తేదీన బొంబాయికి వెళ్ళుతారు.

పంచాయతీ రద్దు

హైద్రాబాద్, అక్టోబరు 13

పశ్చిమ గోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం తాలూకాలోని మాధవరం గ్రామము పంచాయతిని 1961 అక్టోబరు 20వ తేదీన రద్దుచేసి తిరిగి 1961 డిసెంబరు 1వ తేదినుండి పునరుద్ధరించడానికి స్థానిక పరిపాలనశాఖ డైరెక్టరు ఉత్తర్వులు జారీచేశారు.

కావలెను

గృహనిర్మాణములో అనుభవముగల మేస్త్రీలు, ఓవర్సీయర్లు, సూపర్ వైజర్లు, అకౌంటెంట్లు: పూర్తి వివరములతో దుర్గారామ్‌ప్రసాద్ జూబ్లీ హిల్స్, హైదరాబాద్-4 నకు దరఖాస్తులు పంపవలెను.

జింఖానా రేసెస్ సికింద్రాబాద్

మొదటి రోజు ఆదివారము 15-10-1961

6 రేసెస్ మొదటి రేస్ 2-45 గం॥

ఫిలిమ్ స్టార్స్ కప్

తదుపరి రేసులు:- అక్టోబర్ 18, 22 మరియు 29 తేదీలు మరియు నవంబర్ 5, 12 తేదీలు.

గొప్ప క్రికెట్ మ్యాచ్

బోర్డ్ ప్రెసిడెంట్ XI VS ఎం. సి. సి. (ఇంగ్లండ్)

ఫతేమైదాన్, హైద్రాబాద్ యందు

నవంబరు 18, 19, 20 తేదీలలో జరుగును.

అడ్డెకు ప్లాట్లు

పైమ్యాచ్‌కొరకు ప్లాట్లు విభాగముకొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సముఖమున 10 అడుగుల ఖాళీ స్థలము కలిగి పక్కా గ్యాలరీలు నిర్మింపబడిన పడమటి భాగమున ప్లాట్లు గలవు సమారు 28 వరుసలు ఉండును. మరియు అలాటిలేని యివ్వబడు స్థలములో యేర్పరుచబడు సీట్ల రకముగూర్చి యెటువంటి నిర్బంధములు ఉండవు. ఒక ప్లాటు అడ్డె రు. 1000/- (వెయ్యి రూపాయలు) మాత్రమే. కాపన్ పైకముగాని లేక ఇన్స్యూరెన్సు పైకముగాని అవసరములేదు.

దరఖాస్తులు అందచేయుటకు ఆఖరు తేది: 21-10-1961.

మిగతా వివరాలకు ఉ॥ 9.00 నుండి సా॥ 6.00 గం॥ వరకు సంప్రదించండి:

గౌరవ కార్యదర్శి (ఫోన్: 2618).

ది హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్,

ఫతేమైదాన్, హైద్రాబాద్-1.

(B. A. P.)

భారత తంతి తపాలాశాఖ ప్రకటన

ఆంధ్రా సర్కిల్

ఈ పత్రికలో 7-9-61న 9-9-61 న ప్రచురించబడిన తంతితపాలాశాఖ కార్యాలయపు ప్రకటనలో క్లర్కులు తదితర పదవులకు రిక్రూట్మెంటుకు సంబంధించిన కొద్దిపాటి మార్పు ప్రకారం ఆ రిక్రూట్మెంటుకు యీ సర్కిల్‌లోని అన్ని యూనిట్లలోను గుర్తింపబడిన ప్రాంతీయ భాషగా హిందీ, సంస్కృత భాషలతో పాటు తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం, ఉర్దూ భాషలుండగలవు మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానమగు పరీక్షగాని పై భాషలలో స్యాటైఉండి పేర్కొనబడిన ఇతర అర్హతలు కలవారంతా కూడా ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజి ద్వారా తమ దరఖాస్తుల్ని ప్రతి పోస్టు ఫీసుల్లో లభించగల నిర్ణీత ఫారములు పూర్తి చేయుటతో పంపవచ్చును. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజీలో పూర్తి దరఖాస్తుల్ని తీసుకొనే గడువు తేది 1961 అక్టోబర్ 31వ పొడిగించబడింది.

పోస్ట్ మాస్టర్ జనరల్
ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్.

టెండర్ నోటీసు

రెస్టారెంట్స్ అండ్ సైకిల్ స్టాండ్స్

ఫతేమైదాన్‌లో నవంబర్ 18, 19, 20 తేదీలలో ఎమ్. సి. సి. ఇంగ్లండ్ అండ్ బోర్డ్ ప్రెసిడెంట్స్ XI మధ్య జరుగు క్రికెట్ పందెముల సందర్భము న రెస్టారెంట్స్ అండ్ సైకిల్ స్టాండుల నిర్వహించుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఉద్దేశ్యముగల వారు తమ పరతుల తెల్పుచు దరఖాస్తులను 20-10-1961 లోపున అందజేయవలెను.

గౌరవ కార్యదర్శి
హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్
ఫతేమైదాన్, హైద్రాబాద్.

రామ్ డ్రెసెస్

MARK TRADE

అందమునకు * పొదుపుదనమునకు * అధునాతనరకములు * సరసమైన ధరలు.

స్త్రీ, పురుషులకు కావలసిన అన్ని రకముల సైజులలో లభించును.

దసరా మరియు దీపావళికి నూతన స్టాకు గలదు.

100% ఐ. సి. ఐ. పెరిలైన్ బుష్‌షర్ట్స్, రేయాన్ బుష్‌షర్ట్స్, షర్ట్స్, బాబా సూట్స్, ఫ్రాక్స్, పుల్ స్వెట్టర్స్.

మా తయారీలన్నియు లభించు ప్రదేశములు.

అబిడ్ డ్రెసెస్ గ్రామర్ స్కూల్ ఎదుట అబిడ్ రోడ్, హైద్రాబాద్.

రామ్ డ్రెసెస్ సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

కమల్స్ రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

తయారీదారులు:

A A. ఎస్. బి. రామ్ అండ్ కంపెనీ, ఇండస్ట్రియల్ ఏరియా హైద్రాబాద్.